

టీడీపీ మద్యం దందా
మరోసారి బట్టబయలు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



ఆ వాహనాల డ్రైవర్ల
వేతనాలు చెల్లించాలి

సంపుటి : 03 సంచిక : 263 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుదవారం 05-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

### ఫ్లెమింగోలకే కాదు, పులస చేపలకూ

## శాశ్వత నివాసం కల్పించండి

**రాష్ట్రంలో వాతావరణాన్ని చల్లగా ఉంచాలి**

ఫ్లెమింగోలకు శాశ్వత నివాసం కల్పించాలన్న పవన్ వ్యాఖ్యలపై వ్యంగ్యం

పులస చేపలకు కూడా శాశ్వత ఆవాసం ఏర్పాటు చేయాలని ఎద్దేవా



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

2లో

### జగన్ హయాంలో రైతుల సమస్యలు

## అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా

**రూ.104 కోట్ల 57లక్షల ఉల్లి రైతులకు లబ్ధి చేకూరుతుంది**

కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి పై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతుల పేరు మీద వైసీపీ నేతలు చేస్తున్న నాటకాలు ఆపాలని హితవు పలికారు.



కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి పై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో

### వరుస బస్సు ప్రమాదాలు నన్ను కలవర పరుస్తున్నాయి



- తెలుగు రాష్ట్రాల్లో గడిచిన 24 గంటల్లో ఐదు బస్సు ప్రమాదాలు చోటు చేసుకోగా మొత్తం 21 మంది ప్రాణాలు కోల్పోయారు.
- పదుల సంఖ్యలో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.
- ఈ వరుస ప్రమాదాలపై ఇరు రాష్ట్రాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో గడిచిన 24 గంటల్లో ఐదు బస్సు ప్రమాదాలు చోటు చేసుకోగా మొత్తం 21 మంది ప్రాణాలు కోల్పోయారు .అలాగే మిగతా 2లో

## రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ హామీలు అమలు కాలేదు

కొత్త పార్టీ ఏర్పాటు వార్తలను ఖండించిన కవిత
పత్తి రైతుల కష్టాలపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్ష్యంగా ఉన్నాయని విమర్శ
ఆదిలాబాద్ జిల్లాలో కల్వకుంట్ల కవిత జనం బాట కార్యక్రమం
బీఆర్ఎస్ ప్రాజెక్టులను కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదన్న కవిత
కొరాటా-చనకా బ్యారేజీ పనులను పూర్తిచేయడం లేదని ఆరోపణ
నిపుణుల సూచనతోనే ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చామని వెల్లడి
ప్రాణహిత-చేవెళ్లను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని వ్యాఖ్య



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ అంశంపై స్పందించారు. మార్చి-ఏప్రిల్‌లో కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారాన్ని కవిత ఖండించారు. అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమం ఏప్రిల్ 13న ముగుస్తుందని తెలిపారు. ఇది రాజకీయ ఎజెండా కాదని, ప్రజల సమస్యలను తెలుసుకుని సంస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని వివరించారు. మిగతా 2లో

టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య

పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందని, ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో జర్మనీ కంపెనీలు తమ వద్ద పెట్టుబడులు పెట్టాలని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

ఆయన తన నివాసంలో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందంతో భేటీ అయ్యారు.

డాయిచ్ బోర్సే కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో తమ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు సీఎంకు జర్మనీ బృందం తెలిపింది.

GCC ఏర్పాటుకు గాను తమ సిటీని ఎంచుకున్నందుకు సీఎం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

హైదరాబాద్‌లో ప్రపంచ దేశాల నుంచి మరిన్ని పెట్టుబడులు రావాలని.. అందుకు వారికి ప్రజా ప్రభుత్వం పూర్తి మద్దతును ఇస్తూ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

హైదరాబాద్‌లో నెలకొల్పబోయే డాయిచ్ బోర్సే కంపెనీ GCC ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వబోతోందని అన్నారు.

### ఆ మూడు రంగాల్లో

## పెట్టుబడులు పెట్టండి

**రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తాం**

**సీఎం రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం భేటీ**

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో రాజకీయం తగదు**

**టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది**

**బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారు**



పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని వారికి ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్, ఇన్ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని, తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందని, ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో జర్మనీ కంపెనీలు తమ వద్ద పెట్టుబడులు పెట్టాలని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఆయన తన నివాసంలో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందంతో భేటీ అయ్యారు. డాయిచ్ బోర్సే కంపెనీ విస్తరణలో భాగంగా మిగతా 2లో

### పరిశోధనాభివృద్ధికి పట్టం



- అందుకే క్లిష్టమైన, ప్రభావశీల ఆర్ అండ్ డీ ప్రాజెక్టులకు మద్దతిస్తున్నాం
- రూ.లక్ష కోట్ల రీసెర్చ్, డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ ఫండ్ ప్రారంభం

న్యూఢిల్లీ: పరిశోధన అభివృద్ధి రంగంలో భారత్‌ను అగ్రగామి శక్తిగా అవతరింప జేయడమే లక్ష్యంగా నూతనంగా పరిశోధ నాభివృద్ధి, ఆవిష్కరణ మూలనిధిని ఏర్పాటుచేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. మిగతా 2లో

## భారత్ తదుపరి సూపర్ పవర్: ఫిన్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు



భారత్‌పై ప్రశంసలు కురిపించిన ఫిన్లాండ్ అధ్యక్షుడు

అమెరికా, చైనాలతో పాటు భారత్ కూడా సూపర్ పవర్ అవుతుందని ధీమా

భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని వ్యాఖ్య

ప్రపంచ రాజకీయాల్లో భారత్ ప్రాముఖ్యత అంతకంతకూ పెరుగుతోన్న వేళ, ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, చైనాల తర్వాత మిగతా 2లో



## పాక్ చైనా అణుపరీక్షలు చేస్తున్నాయి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన

దశాబ్దాల క్రితంనాటి తొలితరం అణుబాంబు ధాటికే హిరోషిమా, నాగసాకి నగరాలు తుడిచిపెట్టుకుపోయిన దారుణోదంతాలను చవిచూసిన ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో చెడువార్తను మోసుకొచ్చారు.

వాషింగ్టన్: దశాబ్దాల క్రితంనాటి తొలితరం అణుబాంబు ధాటికే హిరోషిమా, నాగసాకి నగరాలు తుడిచిపెట్టుకుపోయిన దారుణోదంతాలను చవిచూసిన ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో చెడువార్తను మోసుకొచ్చారు. గత ఒడంబడికలను బుట్టదాఖలుచేస్తూ ఇకపై తాము అణుపరీక్షలు చేపడతామని ట్రంప్ ప్రకటించారు. తాము మాత్రమే అణుపరీక్షలు చేయట్లేమని, మిగతా 2లో

## ఆ అర్హత జగన్‌కు లేదు



- మాజీ ముఖ్యమంత్రి వైఎస జగన్ మోహన్ రెడ్డి మొంథా తుఫాను బాధితులను పరామర్శించే అర్హత లేదని మంత్రి ఎస్ సవిత అన్నారు.
- తుఫాను ఎప్పుడు రాష్ట్రంపై ప్రభావం చూపుతన్నా ఆయన రాష్ట్రంలో ఉండరని విమర్శించారు.
- తుఫాను నష్టం అంచనాలు పూర్తయి కేంద్రానికి నివేదిక కూడా వెళ్లిపోయాక ఇప్పుడు పరామర్శ అంటూ జగన్ వెళుతున్నారని మండిపడ్డారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస జగన్ మోహన్ రెడ్డి మొంథా తుఫాను బాధితులను పరామర్శించే అర్హత లేదని మంత్రి ఎస్ సవిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

రాష్ట్రంలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కు రూ.2 వేల కోట్లు నిధులు సమకూర్చింది.

ఈ నిధులను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.

ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బ తిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్:నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని, ఇందులో బాగా దెబ్బ తిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు.

### రోడ్లలో ఎక్కడ నాణ్యతా

## ప్రమాణాలు తగ్గకూడదు

**రహదారుల నాణ్యతలో రాజీపడబోము**

**ప్రతి గ్రామానికీ మంచి రహదారులు ఉండాలి**

**మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి.**

**గత ప్రభుత్వం పూర్తి అలక్ష్యంతో వ్యవహరించింది**

రాష్ట్రంలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించు కునేందుకు కేంద్ర ప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కు రూ.2 వేల కోట్లు నిధులు సమకూర్చింది.

ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి.రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి అలక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది.



2లో

### మా పార్టీ ఇచ్చిన స్క్రిప్టే చదివాను.. వాస్తవంగా ఏం జరిగిందో తెలియదు



- కర్నూలు బస్సు ప్రమాదం కేసులో వైసీపీ నేత శ్యామల విచారణ
- పార్టీ ఇచ్చిన స్క్రిప్ట్ చదివానని పోలీసులకు చెప్పినట్లు సమాచారం
- ప్రమాదంపై అసలు కారణాలు తనకు తెలియవని వెల్లడి
- విచారణ అనంతరం బయటకొచ్చి భిన్నమైన వ్యాఖ్యలు
- కేసులు పెట్టినా పోరాటం ఆపనంటూ మీడియా ముందు వ్యాఖ్య మిగతా 2లో

# భారత్ తదుపరి సూపర్ పవర్: ఫిన్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు

ప్రపంచంలో తదుపరి సూపర్ పవర్‌గా భారత్ నిలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. అదే సమయంలో, ఇంతటి ప్రాధాన్యత కలిగిన భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో శాశ్వత సభ్యత్వం లేకపోవడం సరికాదని స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, తాను భారత్‌కు గొప్ప అభిమానినని పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల్లో భారత్ అనుసరిస్తున్న స్వతంత్ర విధానాలను ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితిలో భారత్ వంటి దేశాల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని స్టబ్ అభిప్రాయపడ్డారు. భద్రతా మండలిని సంస్కరించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గతంలో రెండుసార్లు ఐరాస జనరల్ అసెంబ్లీలో తాను ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు గుర్తుచేశారు. మండలిలో సభ్య దేశాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆసియా నుంచి ఇద్దరు, ఆఫ్రికా నుంచి ఇద్దరు, లాటిన్ అమెరికా నుంచి ఒక సభ్య దేశానికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన తన ప్రతిపాదనను వివరించారు. ప్రస్తుత భద్రతా మండలి నిర్మాణం సమకాలీన వాస్తవాలకు అద్దం పట్టడం లేదని ఆయన అన్నారు. "భారత్ వంటి దేశాలకు శాశ్వత సభ్యత్వం లేకపోతే, ఆ సంస్థ మరింత బలహీనపడుతుంది" అని అలెగ్జాండర్ స్టబ్ స్పష్టం చేశారు.

# పాక్ చైనా అణుపరీక్షలు చేస్తున్నాయి

ఇప్పటికే పాకిస్తాన్, చైనా ఈ పని మొదలెట్టాయని ఆయన కొత్త విషయం చెప్పారు. సీబీఎస్ న్యూస్ ఛానల్ వారి నోరా ఓ డేనియల్ ఇంటర్వ్యూలో ట్రంప్ పలు విషయాలను వెల్లడించారు. " రష్యా అణు పరీక్షలు చేస్తోంది. చైనా తక్కువేం తినలేదు. అదికూడా అణుపరీక్షలు చేస్తోంది. ఈ విషయాన్ని అవి బహిరంగంగా చెప్పట్లేదు. మేం అలా కాదు. మేం వాటి గురించి చెప్తాం. అమెరికా సైతం అణుపరీక్షలు చేయబోతోంది . ఎందుకంటే వాళ్లంతా చేస్తున్నారుగా. ఉత్తర కొరియా ఇప్పటికే అణుపరీక్షలు చేసేసింది. పాకిస్తాన్ ఇప్పుడు చేస్తోంది" అని ట్రంప్ చెప్పారు. " కొన్ని దేశాలు తమ అణు పరీక్ష వివరాలను బహిర్గతంచేయట్లేదు. ఈ అణుపరీక్షలు భూగర్భంలో జరుగుతున్నాయి. దాంతో అవి ఎక్కడ జరుగుతున్నాయో ఎవరికీ తెలీదు. కేవలం సూక్ష్మస్థాయిలో ప్రకంపనలు మాత్రమే వస్తాయి. నేనొక్కటే అమెరికా పరీక్షలు జరపడం సబబే" అని ట్రంప్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. "అణ్వాయుధాలను తయారుచేశాక వాటిని పరీక్షించుకుంటేనే కదా ఎలా? అవి పనిచేస్తున్నాయో లేదో తెలియాలంటే పరీక్షించాలి కదా. అయినా ఇతర దేశాలు అణుపరీక్షలు జరుపుతూ అణ్వస్త్రాలను పెంచుకుంటున్నాయి. అమెరికా సైతం తన నిల్వలను సమృద్ధిగావించాలి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్‌కు పొంచి ఉన్న ముప్పు చైనా, పాక్‌లు కొత్తగా అణుపరీక్షలు జరుపుతోందన్న ట్రంప్ వ్యాఖ్యలతో సరిహద్దున పొరుగుదేశంతో భారత్‌కు అణుముప్పు పెరిగిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇప్పటికే భారత్ కంటే అణ్వస్త్రాలలో చైనా వద్ద ఏకంగా 600 అణ్వాయుధాలు ఉన్నాయి. మరో ఐదేళ్లలో వీటి సంఖ్య 1,000కి చేరుకోనుంది. పాకిస్తాన్ వద్ద 170 అణ్వాయుధాలున్నాయి. భారత్ వద్ద 180 అణువార్‌హెడ్‌లు ఉన్నాయి. అంతర్జాతీయ అధికారిక రికార్డుల ప్రకారం రష్యా 1990తర్వాత అణుపరీక్షలు జరపలేదు. చైనా 1996 తర్వాత, భారత్ 1998 మే తర్వాత అణుపరీక్షలు చేయలేదు.

## వరుస బస్సు ప్రమాదాలు నన్ను కలవర పరుస్తున్నాయి

పదుల సంఖ్యలో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ వరుస ప్రమాదాలపై ఇరు రాష్ట్రాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. వరుస బస్సు ప్రమాదాలు తనను కలవరపరుస్తున్నాయని బండి ట్వీట్ చేశారు. ఆయన ట్వీట్‌లో "ఈరోజు తెల్లవారుజామున కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణుకుంట బ్రిడ్జి వద్ద జరిగిన బస్సు-ట్రాక్టర్ ప్రమాదం బాధాకరం.విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతితో పాటు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో, పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడటం జరిగింది. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని.. అవసరమైతే హైదరాబాద్‌కు తరలించాలని అధికారులను సూచించడం జరిగింది. ఈ విషయంలో ఎలాంటి సహాయం కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించడం జరిగింది. మెట్పల్లి డిపోకు చెందిన బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది గాయపడ్డారు. వారందరూ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి." అని కేంద్ర మంత్రి బండి సంజయ్ రాసుకొచ్చారు.

# పరిశోధనాభివృద్ధికి పట్టం

పరిశోధనాభివృద్ధిలో ప్రైవేట్ రంగ పెట్టుబడుల ప్రవాహాన్ని ఉరకలెత్తించే ఉద్దేశంతోనే రూ.1 లక్ష కోట్లతో రీసెర్చ్, డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ మూలనిధిని ప్రారంభిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో మొట్టమొదటి ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. అదే కార్యక్రమంలో పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ మూలనిధిని ఆవిష్కరించారు. ఈ సదస్సులో విధాన కర్తలు, ఆవిష్కర్తలు, అంతర్జాతీయ దార్శనికులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడారు. " భారత్ శాస్త్రసాంకేతిక రంగంలో శక్తికేంద్రంగా అవతరించాలి. ఈ మేరకు పరిశోధనాభివృద్ధిలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. భారత అద్భుత ప్రగతికి బాటలుపడేలా ఆధునిక ఆవిష్కరణల వాతావరణాన్ని సృష్టించేందుకు కేంద్రప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొస్తోంది.

# మా పార్టీ ఇచ్చిన స్క్రిప్టే చదివాను.. వాస్తవంగా ఏం జరిగిందో తెలియదు

కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై వైసీపీ అధికార ప్రతినిధి ఆరే శ్యామల పోలీసుల విచారణలో కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. ఆ ప్రమాదానికి దారితీసిన అసలు కారణాలు తనకు తెలియవని, పార్టీ నాయకత్వం ఇచ్చిన స్క్రిప్ట్‌ను మాత్రమే తాను చదివానని ఆమె అంగీకరించినట్లు సమాచారం. గత నెల 30న కర్నూలు బస్సు ప్రమాదంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలతో 27 మందిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో భాగంగా సోమవారం శ్యామలతో పాటు కారుమూరి వెంకటరెడ్డి, టి.నాగార్జునరెడ్డి తదితరులను కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్ ఆధ్వర్యంలోని బృందం విచారించింది. దాదాపు గంటన్నర పాటు సాగిన విచారణలో... ప్రమాదానికి ముందు డ్రైవర్, అతడి స్నేహితుడు మద్యం తాగారని చెప్పడానికి ఆధారాలు ఏవని పోలీసులు ప్రశ్నించగా ఆమె సమాధానం చెప్పలేకపోయినట్లు తెలుస్తోంది.

# ఆ అర్హత జగన్‌కు లేదు

తుఫాను ఎప్పుడు రాష్ట్రంపై ప్రభావం చూపుతన్నా ఆయన రాష్ట్రంలో ఉండరని విమర్శించారు. తుఫాను నష్టం అంచనాలు పూర్తయి కేంద్రానికి నివేదిక కూడా వెళ్లిపోయాక ఇప్పుడు పరామర్శ అంటూ జగన్ వెళుతున్నారని మండిపడ్డారు. రైతులను అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ఆదుకున్న పార్టీ టీడీపీ, కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.జగన్ అధికారంలో ఉండగా అమరావతి రైతులను ముప్పుతిప్పలు పెట్టారని... ఇప్పుడు రైతుల పరామర్శ అంటారా అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయంలో కేంద్రం ఇచ్చే సాయంతో కలుపుకుని ఏడాదికి ఇచ్చింది రైతుభరోసాగా రూ.13,500 మాత్రమే అని చెప్పుకొచ్చారు. కానీ కూటమి సర్కార్ ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద అందిస్తోందని... రైతుల సంక్షేమం చూస్తోందని తెలిపారు. రైతు అమ్మిన ధాన్యానికి డబ్బులు ఇవ్వకుండా జగన్ సర్కార్ ఎగవేస్తే వాటిని కూటమి తీర్చిందని చెప్పారు. పంట కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

# టీడీపీ మద్యం దందా మరోసారి బట్టబయలు

రాజమహేంద్రవరం సిటీ టీడీపీ ఎమ్మెల్యే అనుచరుడి ఆడియో టేపుతో రాష్ట్రంలో టీడీపీ నేతల మద్యం దందా మరోసారి బట్టబయలైందని రాజమండ్రి మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అనుచరుడు మద్యం సిండికేట్ వ్యవహారంలో ఆడియోతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికాడని తెలిపారు. భరత్‌రామ్ సోమవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఒక్కో షాపునకు రూ.1.40 లక్షల చొప్పున ఎమ్మెల్యేకి మామూలివ్వాలంటూ టీడీపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాస్ ఫోనులో మాట్లాడిన సంభాషణ బయటకు వచ్చేసిందన్నారు. కిలపర్తి శ్రీనివాస్ టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు అత్యంత సన్నిహితుడని తెలిపారు.టీడీపీ నేతల మద్యం దందాకు సంబంధించి బయటకు వచ్చిన రెండో ఆడియో ఇది అని తెలిపారు. ఎమ్మెల్యేకు మామూళ్ల అమౌంట్ సెట్ చేసినట్లు ఆ ఆడియోలో స్పష్టంగా చెప్పారని అన్నారు. కొద్ది రోజుల క్రితం రాజమండ్రికే చెందిన మరో టీడీపీ నేత మజ్జి రాంబాబు ఎవరికెంత ముట్టజెప్పాలో మద్యం షాపుల యజమానులకు చెప్పిన ఆడియో బయటకు వచ్చిందన్నారు. ఇలా టీడీపీ ప్రజాప్రతినిధులు అనుచరుల ద్వారా ఏమాత్రం సిగ్గు లేకుండా, విచ్చలవిడిగా మద్యం దందా సాగిస్తున్నారని తెలిపారు.

# ఆ వాహనాల డ్రైవర్ల వేతనాలు చెల్లించాలి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య శాఖలో పనిచేస్తున్న అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాలను చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. వాణిజ్య పన్నులశాఖ అద్దె వాహనాల డ్రైవర్ల సంఘం నాయకులు రాజు, రాంబాబుల ఆధ్వర్యంలో సోమవారం విద్యానగర్ నుంచి వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం వరకు డ్రైవర్ల గర్జన నిరసన ర్యాలీ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖల్లో గత 9 నెలలుగా అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు.

# ఆ మూడు రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

హైదరాబాద్‌లో ఇవాళ తమ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు సీఎంకు జర్మనీ బృందం తెలిపింది. +జజ ఏర్పాటుకు గాను తమ సిటీని ఎంచుకున్నందుకు సీఎం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ప్రపంచ దేశాల నుంచి మరిన్ని పెట్టుబడులు రావాలని.. అందుకు వారికి ప్రజా ప్రభుత్వం పూర్తి మద్దతును ఇస్తూ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో నెలకొల్పబోయే డాయిచ్ బోర్స్ కంపెనీ +జజ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వబోతోందని అన్నారు. ఇక హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సీఎం కోరారు. నగరంలో జర్మన్ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్‌కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా %ూవీజూవీ% ద్వారా వోకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని విన్నవించారు. ఈ భేటీలో అమితా దేశాయ్, డాయిచ్ బోర్స్ %జ×ూ, జూూ% డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందానికి సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.జూబ్లీహిల్స్ క్యాంప్ కార్యాలయంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మర్యాదపూర్వక భేటీ అయింది. ఈ సందర్భంగా తెలంగాణలో ఏడబ్ల్యూఎస్‌కు సంబంధించి ఆన్ గోయింగ్ డేటా సెంటర్స్ ప్రాజెక్టులు, విస్తరణ తదితర అంశాలపై సీఎంతో ప్రతినిధి బృందం చర్చించింది. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని వారికి ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్, ఇన్ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని, తదితరులు పాల్గొన్నారు. నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల ప్రజానీకానికి తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఎస్ఎల్బీసీ పనులను రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.నిరంతరాయంగా సాగుతున్న ఎస్ఎల్బీసీ సొరంగం కూలి.. 8 మంది సజీవ సమాధి అయినా నేపథ్యంలో నిలిచిపోయిన పనులను చేపట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే వాళ్లు నాయక్ తదితరులతో కలిసి టన్నెల్‌ను పూర్తి చేసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి హెలి మాగ్నెటిక్ సర్వే వివరాలను నిపుణులతో కలిసి పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.1983లో మంజూరు అయిన ఎస్ఎల్బీసీ 2004- 05 సంవత్సరాలలో రెండువేల కోట్ల అంచనాలతో పనులు ప్రారంభం అయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఈ ప్రాజెక్టును పూర్తి చెయ్యలేదు అని ముఖ్యమంత్రి చెప్పారు. ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, హరీష్ రావు పాలమూరు, నల్గొండ జిల్లాలకు తీరని అన్యాయం చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. 42 కిలోమీటర్లు ఉన్న ఎస్ఎల్బీసీ ఇంకా 9.8 కిలోమీటర్ల పొడవున్న పొడవున టన్నెల్ పనులను కొనసాగించే క్రమంలో టన్నెల్‌లో కూలిపోవడంతో పనులు ఆగిపోయాయి. ఇప్పుడు ఆ పనులను పూర్తి చేయాలి అన్న ఉద్దేశంతో అత్యాధునిక ఏరియల్ ఎలక్ట్రో మాగ్నెటిక్ ద్వారా సర్వే చేయిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. 800 మీటర్ల నుండి 1000 మీటర్ల లోపల వరకు ఉన్న పరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది అన్నారు.ఎస్ఎల్బీసీకి 4600 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ విధులతోనే పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 811 పీఎంసీల నికర జలాలలో 512 టీఎంసీల నికర జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేటాయించి.. మనకు మాత్రం 299 టీఎంసీలు చాలు అని ఒప్పందం కుదుర్చుకున్నారు. పైగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో చేపట్టిన ఒక్క ప్రాజెక్టు పనిని కూడా పూర్తి చేయలేదు. ఇప్పుడు మనము పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తుంది అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎంపికైన నేను రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నల్గొండ జిల్లా నుండి ఎంపికైన ఉత్తమ్ కుమార్, కోటిరెడ్డి వెంకట్రెడ్డి మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకోకుంటే మమ్మల్ని ప్రజలు క్షమించరు. ఇప్పుడు చేసుకోకుంటే ఎప్పటికీ చేయలేము. ఎవరు అడ్డు వచ్చినా ప్రాజెక్టులను పూర్తిచేసే తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించారు.

# రోడ్లలో ఎక్కడ నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదు

నిధులను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బ తిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్:నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని, ఇందులో బాగా దెబ్బ తిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారం మూలంగా రాష్ట్రానికి సాస్కి నిధులు సమకూరాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామన్నారు. సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధికి తీసుకువచ్చిన నిధులు ఇవి. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుపైనా, అధికార యంత్రాంగంపైనా ఉంది. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నాము. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దు. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదే. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియచేయండి. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మిస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయడం అవసరం. నిర్మాణం మొదలయ్యాక పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలి. నేను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్ళి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తాము. ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దు.ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయవచ్చు. పుట్టపర్తిలో సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి.రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి అలక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో ఎప్పటికప్పుడు రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలని కృత నిశ్చయంతో ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలి"ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న అడవి ఏనుగుల సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది.

# ఫ్లెమింగోలకే కాదు, పులస చేపలకూ శాశ్వత నివాసం కల్పించండి

పులికాట్ సరస్సులో ఫ్లెమింగో పక్షులకు శాశ్వత నివాసం కల్పించాలని పవన్ పేర్కొనడాన్ని ప్రస్తావిస్తూ, ఆయనపై సెటైర్లతో విరుచుకుపడ్డారు.భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. "పులికాట్ సరస్సులో ఫ్లెమింగో పక్షులకు శాశ్వత నివాసం కల్పించాలని మీరు అనడం అభినందనీయం. మీ పేరులోనే పవనం, కల్యాణం రెండూ ఉన్నాయి. అదేవిధంగా, సైబీరియా నుంచి వందల ఏళ్లుగా వలస వచ్చే ఫ్లెమింగోల తరహాలోనే, వందల కిలోమీటర్లు ప్రయాణించి గోదావరికి వచ్చే పులస చేపలకు కూడా శాశ్వత నివాసం కల్పించాలని కోరుతున్నాం" అని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా, "ఏప్రిల్, మే నెలల్లో శీతల వాతావరణాన్ని మీ అధీనంలో ఉంచుకుని రాష్ట్రంలో శాశ్వతంగా చల్లదనం ఉండేలా చూడాలి" అని వ్యంగ్యంగా వ్యాఖ్యనించారు.సనాతన ధర్మ పరిరక్షకులుగా పవన్ కల్యాణ్ ఇంకా ఎన్నో చేయాలని భూమన చురకలంటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాలు జరగకుండా రోడ్లు వేయాలని, దేవాలయాల్లో ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం మత్తులో అనర్థాలు జరగకుండా చూడాలని సూచించారు. "మీరు గాల్లో పక్షుల్ని, నీటిలో చేపల్ని కూడా మీ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకోవడం అభినందనీయం. ప్రకృతిని శాసించే శక్తి మీకు కలగాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నా" అని అన్నారు. ఇప్పటికే మీ జ్ఞాన తృష్ణ ప్రజలకు అర్థం అయ్యిందని వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ అదానీ, అంబానీ చేతుల్లో కీలుబొమ్మగా మారారని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేయగానే భయపడి పాకిస్తాన్‌తో యుద్ధాన్ని విరమించారని ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన బెగూసరాయి, ఖగారియా జిల్లాల్లో నిర్వహించిన ఎన్నికల సభల్లో ప్రసంగించారు. 'పెద్ద ఛాతీ ఉండగానే శక్తిమంతులు అయిపోరు. మహాత్మాగాంధీని చూడండి. చూడటానికి పీలగా ఉండే ఆయన నాడు ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన బ్రిటిష్‌వారిని ఎదిరించి పోరాడారు. కానీ, 56 ఇంచుల ఛాతీ అని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్రమోదీ.. ఆపరేషన్ సిందూర్ సమయంలో ట్రంప్ ఫోన్ చేయగానే వణికిపోయారు. పాకిస్తాన్‌పై చేపట్టిన సైనిక చర్యను రెండు రోజుల్లోనే విరమించారు. ట్రంప్‌ను చూసి భయపడటమే కాదు.. ఆయన అదానీ, అంబానీ చేతుల్లో కీలుబొమ్మగా కూడా మారిపోయారు. ట్రంప్ చెప్పగానే మోదీ ఆపరేషన్ సిందూర్‌ను నిలిపేశారు'అని విమర్శించారు.ప్రధాని మోదీ తీసుకునే నిర్ణయాలన్నీ దేశంలోని పెద్ద వ్యాపారస్తుల ప్రయోజనాల కోసమేనని రాహుల్‌గాంధీ విమర్శించారు. మోదీ ఏది చేసినా ఓట్ల కోసమే చేస్తారు. ఓట్లకోసం వేదికలపై డ్యాన్సులు కూడా చేస్తారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కార్పొరేట్ల కోసం మాత్రమే పనిచేస్తారు. బీజేపీ మీకు తక్కువ ధరకు ఇంటర్నెట్ ఇస్తుంది. దానితో మీరు రీల్స్ చూస్తారు.. చేస్తారని అన్నారు.బిహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ కొద్దిసేపు చెరువులో చేపలు పట్టారు. బెగూసరాయి జిల్లాలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కొద్దిదూరంలోని చెరువులో జాలర్లు చేపలు పట్టడాన్ని గమనించి వికాస్ శీల్ ఇన్‌సాన్ పార్టీ నేత, మాజీ మంత్రి ముఖేశ్ సాహ్నితో కలిసి ఆయన చిన్న పడవలో చెరువులోకి వెళ్లారు. జాలర్లతో మాట్లాడుతూనే.. పడవలో నుంచి ఛాతీవరకు నీళ్లున్న చెరువులోకి ఒక్కసారిగా దూకేశారు. ఇద్దరు నేతలు జాలర్లతో కలిసి కొద్దిసేపు చేపలు పట్టారు. రాహుల్ చేపలు పడుతున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే భయపడటమే కాకుండా పెద్ద వ్యాపారవేత్తలు ఆడించినట్టల్లా ఆడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం బిహార్‌లోని బెగూసరాయ్, ఖగారియా జిల్లాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్ మాట్లాడుతూ 'మహాత్మాగాంధీ నాటి శక్తిమంతులైన బ్రిటీష్‌వారిని.ఎదిరించారు.

# జగన్ హయాంలో రైతుల సమస్యలు అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా

రైతుల పేరు మీద వైసీపీ నేతలు చేస్తున్న నాటకాలు ఆపాలని హితవు పలికారు. కడప జిల్లాలో ఏమి జరుగుతోందో చూడని అవినాశ్‌కి.. ఇప్పుడు రైతులపై అంత ఆకస్మికంగా ప్రేమ ఎందుకు..? వచ్చిందని ప్రశ్నించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు ఆలోచించి హెక్టార్‌కి రూ.50,000 చొప్పున అందజేయాలని నిర్ణయించారని తెలిపారు. తమ ప్రభుత్వంలో రూ.104 కోట్ల 57లక్షల ఉల్లి రైతులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు.ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టినప్పుడు క్వింటాకు రూ.1200 వెచ్చించి మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్ నందు సుమారు రూ.17 కోట్ల 22 లక్షల విలువ గల ఉల్లి పంటను కొనుగోలు చేశామని చెప్పుకొచ్చారు. పంట పాడవ్వకుండా రైతులకు మేలు చేశామని వివరించారు. 2020లో వైసీపీ హయాంలో ఉల్లి ధర పడిపోతే మద్దతు ధర రూ.770లు ప్రకటించడం తప్ప చేసిందేమి లేదని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే సేకరించి, రైతులకు కేవలం రూ.75 లక్షలు మాత్రమే చెల్లించిన విషయం అవినాష్ రెడ్డి గుర్తించుకోవాలని అన్నారు మంత్రి అచ్చెన్నాయుడు.జగన్ హయాంలో క్వింటాకు ఉల్లి ధర రూ.770 నిర్ణయించినప్పటికీ, కానీ రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు నిర్ణయంతో క్వింటాకు రూ.1200 పెట్టి మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో రైతుల సమస్యలు అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా..? అని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడు, విపత్తుల సమయంలో మాత్రమే వైసీపీ నేతలు రైతులు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు మంత్రి అచ్చెన్నాయుడు.గత ఐదేళ్లు రైతులు ఇబ్బందులు పడుతుంటే అవినాష్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నారా..? అని ప్రశ్నించారు. నష్టపరిహారం ఫైళ్లు పెండింగులో పెట్టింది కూటమి ప్రభుత్వం కాదని గత జగన్ ప్రభుత్వ గందరగోళ విధానాలేనని ఎద్దేవా చేశారు. రైతుల పేరు చెప్పుకుంటూ రాజకీయ లాభం చూడటం అవినాశ్‌రెడ్డి స్వభావం అని విమర్శించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత అవినాశ్‌రెడ్డికి లేదని ఫైర్ అయ్యారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు. అన్నదాతలకు అందచేస్తున్న పథకాలు, ధరలు తగ్గినపుడు ఇస్తున్న పరిహారాలు వైసీపీ నేతల కళ్లకు కనపడటం లేదా..? అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నల వర్షం కురిపించారు.పరిశోధన అభివృద్ధి రంగంలో భారత్‌ను అగ్రగామి శక్తిగా అవతరింపజేయడమే లక్ష్యంగా నూతనంగా పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ మూలనిధిని ఏర్పాటుచేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. పరిశోధనాభివృద్ధిలో ప్రైవేట్ రంగ పెట్టుబడుల ప్రవాహాన్ని ఉరకలెత్తించే ఉద్దేశంతోనే రూ.1 లక్ష కోట్లతో రీసెర్చ్, డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ మూలనిధిని ప్రారంభిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో మొట్టమొదటి ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. అదే కార్యక్రమంలో పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ మూలనిధిని ఆవిష్కరించారు. ఈ సదస్సులో విధాన కర్తలు, ఆవిష్కర్తలు, అంతర్జాతీయ దార్శనికులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడారు. " భారత్ శాస్త్రసాంకేతిక రంగంలో శక్తికేంద్రంగా అవతరించాలి. ఈ మేరకు పరిశోధనాభివృద్ధిలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. భారత అద్భుత ప్రగతికి బాటలుపడేలా ఆధునిక ఆవిష్కరణల వాతావరణాన్ని సృష్టించేందుకు కేంద్రప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొస్తోంది. ప్రస్తుతం ప్రపంచం మునుపెన్నడూలేనంతటి వేగవంతమైన మార్పులను చూస్తోంది. ఈ 21వ శతాబ్దంలో కొత్తగా పుట్టుకొస్తున్న శాస్త్రసాంకేతిక ఆవిష్కరణలను మరింత మెరుగుపరిచేందుకు ప్రపంచం నలుమూలల నుంచి మేధోవర్గం ఒక్కచోటకు చేరి సమాలోచనలు చేయాల్సిన తక్షణావసరం ఏర్పడింది.

# రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ హామీలు అమలు కాలేదు

ఈ నాలుగు నెలల పాటు ప్రజలతోనే ఉంటానని, పాత, కొత్త కార్యకర్తలు తమతో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారని కవిత పేర్కొన్నారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి పత్తి రైతుల సమస్యల కన్నా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీదే ఎక్కువ శ్రద్ధ ఉందని ఆమె ఆరోపించారు. ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె, రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేడని ఆవేదన వ్యక్తం చేశారు.మొంథా తుపాను కారణంగా పత్తిలో తేమ శాతం పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కవిత తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పత్తిలో తేమ శాతాన్ని 20-25 శాతం వరకు అనుమతించాలని కేంద్ర మంత్రిని కోరనున్నట్లు వెల్లడించారు. "జూబ్లీహిల్స్‌లో రైతులు ఉంటే మా కష్టాలు తీరేవి" అని రైతులు వాపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించి మాటలు చెప్పారే తప్ప, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కవిత ఆరోపించారు. ఈఎంఐల రూపంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు పట్టించుకోకపోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తలపెట్టిన బంద్‌కు తెలంగాణ జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కన పెడుతోందని మండిపడ్డారు. మంచి చేస్తే మంచి అని, చెడు చేస్తే చెడు అనే చెబుతామని స్పష్టం చేశారు. రెండు రోజుల 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పెన్‌గంగ నదిపై నిర్మిస్తున్న కొరాటా-చనకా బ్యారేజీ పనులను కవిత పరిశీలించారు. గత ప్రభుత్వం 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ప్రాణహిత-చేవెళ్ల రీడిజైన్‌లో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్‌లో పలు ప్రాజెక్టులు చేపట్టామని గుర్తుచేశారు.ప్రాజెక్టుల రీడిజైనింగ్‌పై మాట్లాడుతూ.. "తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడం సరైంది కాదని నిపుణులే చెప్పారు. వారి సూచన మేరకే ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చడం జరిగింది" అని కవిత వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ఒక ఏటీఎంగా మార్చుకుందని ఆమె తీవ్రంగా విమర్శించారు.తన పర్యటనలో భాగంగా కవిత మొదట ఆదిలాబాద్ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం జైనథ్ మండలంలో దెబ్బతిన్న తర్నం వంతెనను సందర్శించారు. జిల్లా కేంద్రంలోని కొమురంభీం కాలనీ వాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అఖండ భూమి

బుధవారం 05-11-2025

## నాతవరం మండలంలో రోడ్డు ప్రమాదం



ఒకరు మృతి

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్టీసీ బస్సు బైకు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు నాతవరం ఎస్సై వై తార్కేశ్వరరావు మంగళవారం తెలిపారు సరుగుడు పంచాయతీ అచ్చంపేట కు చెందిన కోసూరి పెదరాయుడు కోటనందూరు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మండలంలో కృష్ణాపురం అచ్చంపేట గ్రామాల మధ్య పోతురాజు బాబు వాక దగ్గర ఆర్టీసీ బస్సు బైకు ఢీకొన్నాయి ఈ ఘటనలో బైక్ నడుపుతున్న పెదరాయుడికి తలకి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు

## వెంగళరెడ్డి కాలని ఇంటర్ కనెక్షన్ల పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**చిలకలూరిపేట నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు నేడు పట్టణంలోని 17వ వార్డు పరిధిలో వెంగల్ రెడ్డి కాలనీ ఫస్ట్ బజార్ నందు కాలనీ వాసుల నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నందున ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాల మేరకు ఇంటర్ కనెక్షన్ పైపు లైన్లు వెయ్యడం జరుగుతున్నందున ఈ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని. ఈ వార్డులోని మంచినీటికీ శాశ్వత పరిష్కారం చేసిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు వెంగళరెడ్డి కాలనీ ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేశారు మరియు హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు,రాజేష్ ఖన్నా, నాగబాబు,చిన్న, శ్రీనివాసు, పుల్లేశ్వరరావు, ముల్లా కరిముల్లా,నక్క నరసింహ, మరియు వార్డు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవాన్ బిర్సా ముండా త్యాగాలు చిరస్మరణీయాలు ం ముసురుమిల్లిలో జన్ జాతీయ గౌరవ దినోత్సవం ఘనంగా





**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ముసురుమిల్లి పంచాయతీ పరిధిలో జన్ జాతీయ గౌరవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం కార్యక్రమానికి హాజరై భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భగవాన్ బిర్సా ముండా గారు స్వాతంత్ర సమరంలో కీలక పాత్ర పోషించారు. గిరిజన సమాజ హక్కుల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రతి గ్రామస్థుడు తెలుసుకొని వాటి ద్వారా లబ్ధి పొందాలి," అని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రోషిణి, గ్రామస్తులు మరియు పలువురు యువకులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ దినోత్సవాన్ని దేశభక్తి స్ఫూర్తితో జరుపుకోవాలని, బిర్సా ముండా వంటి మహానుభావుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## మోట్ల మల్లికార్జునపురంలో ఏపీ మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**దోర్నాల నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలం మోట్ల మల్లికార్జునపురంలోని ఏపీ మోడల్ స్కూల్ ని ఆకస్మికతనికి చేసిన యర్రగొండపాలెం టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అక్కడి వసతులను హాస్టల్ గదినీ వంట భోజనం తయారు చేసే సిబ్బందితో మాట్లాడి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు అక్కడి పరిస్థితిపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్న ఎరిక్షన్ బాబు ఇటీవల వర్ష భావ పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం ఆహారాన్ని పరిశీలించి ఇక్కడ ప్రధానంగా నీటి సమస్య ఉందని అలాగే విద్యార్థులు చెప్పిన పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో పరిష్కరిస్తానన్న ఎరిక్షన్ బాబు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన భోజనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న ఎరిక్షన్ బాబు కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ మరియు కాట్రేనికోన ఎస్సై అవినాష్ కు ప్రశంసా పత్రం ఇటీవల డాక్టర్




**కాట్రేనికోన నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ను అతలాకుతలం చేసి మొంత తుఫాన్ పరిస్థితుల్లో అత్యుత్తమ సేవలు, మండలంలో మగసాని తిప్ప బలుసు తిప్ప చిరయానం గచ్చకాయల పోర తీర ప్రాంత గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినందుకు , మెరుగైన సేవలు అందించినందుకు గాను వారి సేవ మరువలేనిదని కాట్రేనికోన మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఐ అవినాష్ కు ఉత్తమ సేవా అవార్డు లభించింది ఆ మేరకు అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా చేతుల మీదుగా మొంత తుఫాను సమయంలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రం అందుకున్నారు, ఈ సందర్భంగా ప్రకృతి విపత్తుల్లో రెవెన్యూ యంత్రాంగం పోలీసు శాఖ వారు విద్యుత్ శాఖ వారు మరియు అన్ని శాఖల సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేశారని శ్రీ జిల్లా కలెక్టర్ కితాబునిచ్చారు.

## బోడ సూజయ్మ ని పలకరించిన మురళిరాజు

ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తున్న మురళిరాజు గారు



**ప్రత్తిపాడు నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం పోతులూర్ను గ్రామంలో బోడ సూజయ్మ కి పక్షవాతం వచ్చి కాలు చెయ్యి లాగి ఆరోగ్యం బాలేదని కారణంగా సూజయ్మ గారిని పలకరించి వారి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో పోతులూర్ను సర్పంచ్ బొండి రాంబాబు శెట్టి సత్తిబాబు,ఎంపీటీసీ ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు చింతలూరు ఎంపీటీసీ కిషోర్,మాజీ వైస్ సర్పంచ్ పంచాది చంటిబాబు చెక్కపల్లి నాగేశ్వరరావు ఎలుగుబంటి బాబ్జి చెక్కపల్లి బుజ్జిబాబు పదివేల రాజరమోహన్ బొండి బాబ్జి గడక్కముద్దు ఏసుబాబు ఎంపీటీసీ నానిపల్లి చంటి కోలా తాతబాబు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు నల్ల వెంకటేష్ నానిపల్లి వెంకన్న బోడ వారి కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల నమ్మకానికి జగన్ అనర్హుడు..

మాజీమంత్రి ప్రత్తిపాటి

రాష్ట్ర అమ్మకానికి, వ్యవసాయ భూముల దోపిడీకి మాత్రమే అర్హుడు

రైతులు, వ్యవసాయం గురించి జగన్ మాట్లాడుతుంటే నాగలి నవ్వుతోంది.. నేలతల్లి బోరుమంటోంది..

బురదలో కాలుపెట్టకుండా పొలాల్లో సెట్టింగులు వేయించినప్పుడే వ్యవసాయంపై జగన్ కు చిన్నచూపని అర్థమైంది

చంద్రబాబు నాయకత్వ పటిమతో ఏపీకి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలతో జగన్ లో పైశాచికత్వం అధికమవుతోంది.



**చిలకలూరిపేట నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** " ఏనాటికీ.. ముమ్మాటికీ రాష్ట్ర రైతాంగం అభిమానం. నమ్మకానికి జగన్ అనర్హుడు.. రాష్ట్ర అమ్మకానికి, వ్యవసాయ భూముల దోపిడీకి మాత్రమే జగన్ అర్హుడు. ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల తాకట్లు, అమ్మకాలే అందుకు నిదర్శనం. రైతుల పేరిట రాజకీయ డ్రామాలు.. ప్రభుత్వంపై విమర్శలు జగన్ పెయిడ్..ఫేక్ పాలిటిక్స్ లో ఒక అధ్యాయం మాత్రమే. నమ్మి గెలిపించిన జనాన్ని మోసగించి, కల్తీమద్యం.. వనరుల దోపిడీతో వేలకోట్లు దోచేసిన జగన్.. తన పార్టీవారిని రైతులు, వ్యవసాయం గురించి జగన్ మాట్లాడుతుంటే నాగలి నవ్వుతోంది.. నేలతల్లి బోరుమంటోంది.బురదలో కాలుపెట్టకుండా పొలాల్లో సెట్టింగులు వేయించినప్పుడే వ్యవసాయంపై జగన్ కు చిన్నచూపని అర్థమైంది. చంద్రబాబు నాయకత్వ పటిమతో ఏపీకి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలతో జగన్ లో నానాటికీ పైశాచికత్వం పెరుగుతోంది. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గి, ప్రభుత్వం ప్రజల్ని ఆదుకున్నాక జగన్ కు రాష్ట్రం గుర్తురావడం దానిలో భాగమే. రైతులు నష్టపోయారని గొంతుచించుకుంటున్న జగన్.. ముందు తన ప్రభుత్వంలో సంభవించిన విపత్తుల నష్టానికి ఎంతమేర రైతులకు సాయం చేశాడో, ఎన్ని కుటుంబాలను ఆదుకున్నాడో సమాధానం చెప్పాలి.

రైతుసంక్షేమానికి మంగళం పాడి.... నేడు రాజకీయ విమర్శలా?

అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమానికి మేలు చేసే పోలవరం సహా ప్రధాన ప్రాజెక్టులనిర్వీర్యం.. ఉచితవిద్యుత్.... డ్రిప్ఇరిగేషన్.. మద్దతుధర.. పంటలబీమా..ఇన్ పుట్ సబ్సిడీలకు మంగళం పాడిన జగన్.. నేడు స్వప్రయోజనాలతో రైతుల పేరుతో రాజకీయ విమర్శలు చేస్తున్నాడు. మొంథా తుపాను నష్టపరిహారం పొందే రైతుల ఉత్పత్తులు ప్రభుత్వం కొనదనేది కేవలం వైసీపీ..సాక్షి మీడియా దుష్ప్రచారమే. రైతాంగాన్ని ఆందోళనకు గురి చేసి, వారిని రెచ్చగొట్టాలన్నదే అవినీతి మీడియా కుట్రపూరిత ఆలోచన. తుపాన్ల నష్టం కంటే పరామర్శల పేరుతో జగనే ఎక్కువ నష్టం చేస్తున్నాడని రైతులు వాపోతున్నారు. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టించలేని నాయకుడు తమకేం మేలు చేస్తాడంటున్నారు. హెక్టారుకు ఎన్ని ఎకరాలో, ఆలుగడ్డేదో %-% ఉల్లిగడ్డేదో, కిలో పొగాకు ధరెంతో తెలియని జగన్ ను నమ్మి మరోసారి మోసపోమంటున్నారు. తన పాలనలో సంభవించిన ప్రకృతి విపత్తులతో జరిగిన పంటనష్టానికి జగన్ ఎంతమేర రైతుల్ని ఆదుకున్నాడో, ఎందరికి ఆర్థికసాయం చేశాడో చెప్పాలంటున్నారు.

**జగన్ నైజానికి భిన్నం.. అన్నదాతల పరామర్శ...**

తన నైజానికి భిన్నంగా 'అన్నదాతలకు అండగా' అంటూ జగన్ ప్రదర్శించిన వీధినాటకం రక్తి కట్టక వైసీపీ శ్రేణులు డీలాపడ్డాయి. అవినీతిపరులు, దోపిడీదారులు, క్రిమినల్స్, డెకాయిట్స్ కు అండగా నిలవాలిగానీ, తనకు సూటుకాని వేషాలెందుకంటున్నాయి. తాడేపల్లిలో ప్రారంభమైంది మొదలు మచిలీపట్నం చేరేవరకు రోడ్డుప్రయాణాన్ని కావాలనే జాప్యం చేసినా, ప్రజలు వైసీపీ కార్యక్రమాన్ని పట్టించుకోకపోవడంతో వైసీపీ నేతలు తీవ్రంగా నిరుత్సాహానికి గురయ్యారు. మామిడి, మిర్చి, పొగాకు రైతుల పరామర్శ డ్రామాలు అభాసుపాలైనా అన్న వైఖరి మారదా అని వైసీపీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. రెడ్ కార్పెట్లు.. పోలీస్ పహారాలు..పరదాలు.. భారీ స్టేజ్ లు, కూలీ అభిమానుల కుప్పిగంతులు లేకుండా రోడ్లపైకి వస్తోంది జగనేనా అని ప్రజలు నివ్వెరపోతున్నారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలగకూడదనే సదుద్దేశంతో సూచించిన నిబంధనలను బేఖాతరు చేస్తూ, రాజకీయ నినాదాలు.. బలప్రదర్శనలే లక్ష్యంగా పరామర్శల పేరుతో జగన్ చేస్తున్న పర్యటనలు ప్రజలకు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. జగన్ కావాలనే పోలీస్ నిబంధనలు, ప్రభుత్వ యంత్రాంగం సూచనలు ధిక్కరిస్తున్నాడని ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రబీ సీజన్ పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభం




**యర్రగొండపాలెం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** రబీ సీజన్ పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం రోజు నుండి డిసెంబర్ వరకు కొనసాగుతుంది అని మండల వ్యవసాయాధికారి కే నీరజ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండలంలోని గంజివారిపల్లి వెంకటాద్రిపాలెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, గ్రామాలలో సాగుచేసిన పంటల వివరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా కంది, మొక్కజొన్న ,మిరప పొగాకు సాగు చేసినట్లుగా రైతులు తెలిపారు. కాలానుగుణంగా పంటల మార్పిడి ప్రత్యామ్నాయ పంటలతోనే వ్యవసాయం లాభసాటిక మారుతుందని రైతులకు తెలియజేశారు. ఈ రబీ లో రైతులకు కావలసిన మినుము పప్పు సెనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. చౌడు భూములకు తప్పనిసరిగా జిప్సం వేసుకోవాలని సూచించారు. సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు రైతు సేవా కేంద్రంలో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు.రైతులు పొగాకు సాగుని తగ్గించి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, మినుము సాగు చేయాలని సూచించారు.గ్రామంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.పంట నమోదు గడువు ఈ నెల 8 వరకు పొడిగించినట్లు తెలిపారు. కంపెనీల ద్వారా మొక్కజొన్న పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఎవరైనా నల్ల బర్లీ పొగాకు సాగు చేసినా లేదా ప్రోత్సహించినా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పొగాకు పంటపరిశీలన చేశారు. ప్రస్తుతం పొగాకు పంట 50 రోజుల దశలో ఉంది.సూక్ష్మ పోషకాల లోపం గమనించటం జరిగింది .దీనికి సూక్ష్మపోషక మిశ్రమం ను పిచికారి చేయాలని తెలిపారు.కందిలో ఆకు చుట్టు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడం జరిగింది దీని నివారణకు నోవాల్యూరన్ 10%ఇసీ అనే మందును ఎకరానికి 200 మిల్లీ లీటర్లు 200 లీటర్ల లో కలిపి పిచికారీ చేయాలి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## సుబ్బారాయుడి షష్టి ఉత్సవాలుకి ఏర్పాట్లు పూర్తి

ఈనెల 17 నుంచి ఆలయం వద్ద సప్తాహ మహోత్సవం



**శంఖవరం, నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరుల ముద్దుబిడ్డ, భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇల వేల్పుగా కొలుచుకునే కార్తికేయుని. సుబ్బారాయుడి షష్టి మహోత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రోత్సహికులు దాసరి లోవరాజు తెలిపారు. మంగళవారం దాసరి లోవరాజు మాట్లాడుతూ శంఖవరం గ్రామంలో గల శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 15వ వార్షికోత్సవ షష్టి మహోత్సవాలు ఈనెల 17వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈనెల 8వ తేదీ శనివారం ఉదయం 10.26 నిమిషాలకు గ్రామానికి చెందిన బొండా జగదీష్ శ్రీమతి రాణి శ్రీ దంపతులచే ఆలయం ప్రాంగణంలో పందిరి రాట మహోత్సవంతో షష్టి ఉత్సవా లు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి ఆలయం వద్ద 11వ సప్తాహ మహోత్సవములు జరుగుతాయని, సుమారు 30 గ్రామాల నుండి భజన సమాజ బృందాలు పాల్గొని వారం రోజులు భక్తి గీతాలు ఆలపిస్తారని తెలిపారు. ఈనెల 25వ తేదీన ఉదయం గ్రామానికి చెందిన బొండా ఫణీంద్ర శ్రీమతి రమ్య దంపతులిచే స్వామి,అమ్మవార్లను పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తెలుగా అలంకరణ చేసి వేద పండితులచే విశేష పూజలు జరుగుతాయని అన్నారు. అనంతరం గ్రామంలో స్వామి, అమ్మవార్లకు పాల కావిడి ఉత్సవం వైభవంగా జరుపుతామని తెలిపారు. 26వ తేదీ ఆలయం వద్ద మధ్యాహ్నం స్వామి, అమ్మవార్ల కళ్యాణం పురస్కరించుకుని మహా అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. అదే రోజు రాత్రి భక్తుల సమక్షంలో స్వామి,అమ్మవార్లకు దివ్య కళ్యాణం ఘనంగా జరుగుతుందని తెలిపారు. షష్టి మహోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని దాసరి లోవరాజు శ్రీమతి కనక లక్ష్మీ దంపతులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనిగిరి బాబ్జి, బొర్రా శ్రీను, వెలుగుల రాంబాబు, రేలంగి సత్తిబాబు, చదువుల సాయికుమార్ శర్మ, దాసరి వీరబాబు, నాని, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాను విభజించే కుట్రలు ఆపాలి ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్ర హెచ్చరిక



ఆదివాసీ మహిళపై దాడులు చేయించిన ఎమ్మార్వో, ఎస్సై, నాన్ ట్రైబల్స్‌పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్




**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా సోమవారం నాడు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో విస్తృత నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ం అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీల ఏకైక ఏజెన్సీ జిల్లా. ఇలాంటి జిల్లాను ముక్కలు చేసి రంపచోడవరం నియోజకవర్గాన్ని రాజమండ్రిలో కలిపే కుట్రలు జరిగితే, ప్రభుత్వం తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుంది. ప్రతి ఆదివాసీ, తమ జిల్లా గౌరవాన్ని కాపాడే ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి," అని హెచ్చరించారు. ఆదివాసీ మహిళపై దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి వైరామవరం మండలానికి చెందిన ఓ ఆదివాసీ మహిళ నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలపై ఎల్‌టీఆర్ కేసులు వేస్తూ, ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతున్నందుకు, స్థానిక ఎమ్మార్వో, ఎస్సై, మరియు నాన్ ట్రైబల్స్ కలిసి కక్షపూరితంగా మహిళల చేత దాడులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆదివాసీ మహిళలపై ఇలా కక్షపూరిత చర్యలు జరగటం అత్యంత దారుణం. దాడులు చేయించిన ఎమ్మార్వో, ఎస్సై, నాన్ ట్రైబల్స్‌పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు తక్షణం నమోదు చేయాలి," అని కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్, దాడికి గురైన మహిళకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. భూముల ఆక్రమణలు, అక్రమ కట్టడాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అతను మరోసారి అధికారుల వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ం 1/70 మరియు ఎల్‌టీఆర్ చట్టాలు ఏజెన్సీలో పూర్తిగా నిర్వీర్యం అయ్యాయి. చట్టాల అమలులో అధికారులు విఫలమవడంతో ఆదివాసీ భూములు నాన్ ట్రైబల్స్ చేతుల్లోకి వెళు తున్నాయి. ప్రభుత్వ భూములు కూడా అక్రమంగా ఆక్రమించబడి వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో నాన్ ట్రైబల్ వ్యక్తి నిర్మించిన అక్రమ కట్టడంపై ఎల్‌టీఆర్ కేసు నమోదు చేయాలని కూడా ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తీగల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, నాయకులు పీటా ప్రసాద్, కారు అరుణకుమారి, కంగాల అబ్బాయిదొర, శివ, జోగిరాజు, వీరభద్రరావు, శారదా దేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంకార్తీకమాసంపఏర్పాట్ల పై సమీక్ష సమావేశం





**శ్రీశైలం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** నవంబరు 5 నాటి కార్తీకపౌర్ణమి మరియు నవంబరు 14నాటి కోటిదీపోత్సవ ఏర్పాట్లపై కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షించారు. అన్ని శాఖల అధిపతులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ కార్తీకపౌర్ణమినాడు (05.11.2025) భక్తులరద్దీ అధికంగా ఉంటుందన్నారు. ఇప్పటికే నిర్ణయించిన ప్రణాళికలను అనుసరించి దర్శన క్యూలైన్లను నిర్వహించాలన్నారు. క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్లలో తొక్కిసలాట, తోపులాటలు లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అందరూ కూడా సమాచార వినిమయ లోపం లేకుండా సమిష్టిగా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా వాహనాల క్రమబద్దీకరణకు కూడా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యభద్రతా అధికారిని అదేశించారు. ఈ విషయమై స్థానిక పోలీసుశాఖ వారి పూర్తి సహాయ సహకారాలు పొందాలన్నారు. అదేవిధంగా కార్తీకపౌర్ణమిరోజు భక్తులు పుణ్యస్నానాలకు అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. పాతాళగంగ ఘాట్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రసాదాల విక్రయకేంద్రం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రసాదాలు అందజేత ఉండాలన్నారు. అన్నప్రసాదాలవితరణను త్వరగా ప్రారంభించాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా కార్తీకపౌర్ణమినాటి జ్వాలాతోరణోత్సవంలో భద్రతాపరంగా అవసరమైన ముందస్తు జాగ్రత్తలన్నీ తీసుకోవాలన్నారు. జ్వాలాతోరణోత్సవం సమయంలో రెండెంచల బ్యారికేడింగ్ వ్యవస్థ ఉండాలన్నారు. జ్వాలాతోరణోత్సవాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్తీక పౌర్ణమినాడు జరిగే లక్షదీపోత్సవం %-% పుష్కరిణి హారతి కార్యక్రమాలలో కూడా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నవంబరు 14న జరుగనున్న కోటిదీపోత్సవ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ ఏర్పాట్లన్నీ కూడా ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. కాగా దీపోత్సవానికి అవసరమైన పూజా సామాగ్రిని దేవస్థానమే సమకూరుస్తుందన్నారు. కాగా కోటిదీపోత్సవంలో పాల్గొనదలచిన భక్తులు తేది : 12.11.2025 సాయంకాలం గం.5.00ల వరకు దేవస్థాన కార్యాలయంలోని ప్రజాసంబంధాల విభాగంలో వారి పేర్లను నమోదు చేసుకోవచ్చునన్నారు.

# విభిన్న పాత్రల్లో తన ప్రతిభ ను చూపిన చిరంజీవి " అభి "





**రాజమహేంద్రవరం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** రాజమంద్రి శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో జరిగిన శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్రం తృతీయ వార్షికోత్సవ విజయోత్సవ కార్యక్రమంలో విభిన్న పాత్రలతో తన ప్రతిభను చాటుకున్న చిరంజీవి సి హెచ్ " అభి " కి పలువురి ఆశీస్సులు దక్కాయి. వరుసగా మూడు రోజులు పాటు జరిగిన శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్ర తృతీయ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వాహికురాలు కళా తపశ్వి శ్రీమతి తణుకు సాయి మాధవి సారథ్యంలో గురువుల ప్రోత్సాహం తోను తన విద్యార్థినిల కళా నైపుణ్యంతోను ఎంతో అంగ రంగ వైభవొత్సవంగా వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది . ఒక పరమ శివునిగాను, శ్రీ రాముడిగాను, శ్రీ కృష్ణ పరమాత్మునిగాను , అమ్మవారిగాను మరి కొన్ని విలక్షణ పాత్రలతో అబ్బుర పరిచిన చిరంజీవి " అభి " ను పలువురు గురువులు, పెద్దలు , వీక్షకులు ప్రత్యేక అభినందనలతో ముంచెత్తారు . పెద్దల ఆశీస్సులు అందించారు . ప్రతి పాత్ర లోను పాత్రకు జీవం పోసిన "అభి" ప్రతిభను ఇంత గొప్పగా తీర్చి దిద్దిన శివ సాయి కూచిపూడి కళాక్షేత్ర నిర్వహికురాలు శ్రీమతి తణుకు సాయి మాదవి గారికే అంకితం అని ఈ సందర్భంగా అభి తల్లిదండ్రులు వెంకట్ , భవానీలు వారి ఆనందం వ్యక్త పరిచారు . కొన్ని విభిన్న పాత్రల్లో పార్వతి పరమేశ్వరుని గాను , సీతా రాములు గాను అభి - కిరణ్ మయ్ లు ఎంతో నిండు తనంతో వారి కళా ప్రతిభను చాటుకున్నారు . వారి ఇరువురి కాంబినేషన్ అద్భుతం అని వీక్షకులు కితాబులు పలికారు . అభి - కిరణ్ మయ్ లు ఏ పాత్రలో నైనా , నృత్యంలో నైనా లీనమై పోతారని . నటరాజుడు తాండవించే ఒక కళా కండం వారిలో కనపడుతుందని పలువురు చర్చించుకున్నారు .. వార్షికోత్సవ సభలో "అభి" తోపాటుగా శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్ర విద్యార్థినిలు ఎవరికి వారు వారి నైపుణ్యాన్ని వివిధ పాత్రలతో వేదికను కళ కళ లాడించారు . ఇంత గొప్పగా కూచిపూడి కళను రాజమంద్రిలో అభివృద్ధి పరుస్తు జాతీయ స్థాయిలో అనేక విజయాలను సొంతం చేసుకున్న తణుకు సాయి మాదవి సేవలను కూచిపూడి కళా ప్రియులు ఎన్నటికీ మరువలేరని ఆమె సేవలను , ప్రతిభను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు . ముందు ముందు శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్రం నిర్వహికురాలు తణుకు సాయి మాధవి ప్రతిభ మరియు ఆమె తీర్చి దిద్దిన విద్యార్థినిలకు జాతీయ స్థాయిలో గౌరవ ప్రతిష్టత్మమైన గుర్తింపు దక్కటం ఖాయమని విచ్చేసిన పెద్దలు ఆశాబావం వ్యక్త పరిచారు.

## అన్నవరం గిరి ప్రదక్షిణకు రూ.30 వేలతో మజ్జిగ వితరణ



**శంఖవరం, నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నిండు పౌర్ణమి బుధవారం శ్రీసత్యదేవుడు, రమాదేవిల గిరిప్రదక్షిణ యాత్ర అంగరంగవైభవంగా జరుగనుంది. ప్రతీ ఏటా నిర్వహించే గిరిప్రదక్షిణ యాత్ర ఒక ఎత్తు అయితే ఈ ప్రదక్షిణ పాదయాత్రలో పాలుపంచుకునే భక్త జనుల అన్నార్తిని, దాహార్తిని తీర్చేందుకు చేసే ఏర్పాట్లు మరొక ఎత్తు. భక్తజనం ఆకలి దప్పికలను ఇటు దేవస్థానం, అటు దాతలు కూడా సాయం అందిస్తూ ఉంటారు. మరి కొందరు ఔత్సాహిక దాతలు స్వామి అమ్మ వార్లపై భక్తితో భక్తులకు నేరుగా సేవ చేయాలనే కుతూహలంతో పండ్లు, పాలు, వివిధ ఆహార పదార్ధాలు, తాగునీరు, చల్లటి చల్లనూ పంపిణీ చేస్తూంటారు. ఈ కోవలోనే కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ సేవా స్ఫూర్తితో విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు జనసేన పార్టీ అధ్యక్షుడు గొర్లి నాగేశ్వరరావు కూడా తన వంతు ఉడతా భక్తిగా రూ. 30,000 వ్యయంతో మజ్జిగ వితరణను చేయడానికి శ్రీ స్వామి, అమ్మవార్లకు సమర్పించు కున్నారు. ఇందుకు స్వచ్ఛమైన పాలు, పెరుగుతో తయారు చేసిన మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లను చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచే గిరిప్రదక్షిణ మార్గంలో మజ్జిగను అందుబాటులో ఉంచేందుకు గొర్లి నాగేశ్వరరావు, ఆయన జనసైనికులు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఇంటింటా స్వదేశీ వస్తువులు మాత్రమే వినియోగం ఉండాలని విస్తృత ప్రచారం

వోకల్ ఫర్ లోకల్ కార్యక్రమం,





**రాజమహేంద్రవరం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు. బిజెపి 5 వా మండల అధ్యక్షులు కమలేష్ జైన్ గారి ఆధ్వర్యంలో ఒకల్ ఫర్ లోకల్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా స్వదేశీ నినాదంతో ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులు వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రజల్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా పరిమి రాధా గారు కొఇంచార్జ్ గా వీరా వీరాంజనేయులు వ్యవహరించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూర రామచంద్ర రావు ,కురగంటి సతీష్ ,లలిత్ జైన్ ,పిల్లాడి రుద్రయ్య, కే లక్ష్మి, రుక్కు ,పి పవన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకంతో 904 ఎకరాల్లో మొక్కల పెంపకం

ఎంపీడీవో, ఏపీఓ వెల్లడి.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం లో ఈ ఏడాది ఇంతవరకు 904 ఎకరాల్లో వివిధ జాతుల మొక్కలను ముమ్మరంగా నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి జివిడి ప్రసాద్, ఎన్ ఆర్ జి ఎస్, ఏపీఓ అప్పలరాజు లు తెలిపారు. కొయ్యూరు మండలం నడింపాలెం లో మంగళవారం ఇక్కడ రైతులకు పంపిణీ చేసిన 2ఎకరాల్లో 140 మొక్కలను నాటే కార్యక్రమం ను సర్పంచ్ రాజబాబు ,ఎంపీడీవో ప్రసాద్, ఏపీఓ అప్పలరాజుల ఆధ్వర్యంలో నటించారు. అనంతరం రైతులతో ఎంపీడీవో మాట్లాడుతూ గిరిజన రైతులు పండ్ల తోటల పెంపకం ద్వారా వీటిని పెంచి ఫలసాయం తో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఏపీఓ అప్పలరాజు మాట్లాడుతూ మండల పరిధిలో అన్నీ పంచాయితీల్లో మామిడి, జీడి, కొబ్బరి, జామ్ర, సిల్వర్, సీతాఫలం, సఫోట వంటి రకాల మొక్కలను దాదాపు 904 ఎకరాల్లో తొలి దశలో నాటేందుకు అందించినట్లు ఆయన తెలిపారు. రైతులు వీటిని తగిన శ్రద్ధతో పెంచి ఫలసాయం పొంది అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజబాబు మరియూ పిల్డ్ అసిస్టెంట్, విఆర్ పి లు పాల్గొన్నారు.

## నాతవరం లో గడ్డం పరిశీలిస్తున్న టిడిపి నాయకులు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో గొల్లపేటలో అకాల వర్షాల వల్ల గడ్డ విపరీతంగా పొంగి గత రాత్రి ఇళ్లల్లోకి నీరు చేరడంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు భయభ్రాంతులకు గురై స్థానిక నాయకులకు తెలియపరచగా వెంటనే జెసిబి తో గెడ్డలోగల చెత్తను తొలగించి గడ్డ ద్వారా నీరు పోయే విధంగా చేయడం జరిగింది ఈ గడ్డ 350 మీటర్లు పొడవైన గడ్డ గ్రామంలోనే ఉన్నందున అకాల వర్షాలు వచ్చినప్పుడు ఇళ్లల్లోకి నీరు చేస్తుందని స్థానిక టిడిపి నాయకులు స్పీకర్ అయ్యన్న రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి విజయ్ కి తెలియపరచక ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా రక్షణ గోడ గెడ్డ లో గల షిల్టును తీయడానికి ఇరిగేషన్ జే ఈ రవి కిరణ్ కి ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం సాయంత్రం స్థానిక టిడిపి నాయకులు తో కలిసి గెడ్డను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు టిడిపి యువ నాయకులు శెట్టి లావ శెట్టి గోపి మువ్వల స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసి నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక కార్యాచరణ పై సవివరంగా వివరించిన అభివృద్ధి ప్రణాళిక సిబ్బంది



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసిన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక కార్యాచరణ సిబ్బంది. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు వివరిస్తూ స్వర్ణాంధ్ర 2047 మొదటి సూత్రం పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామ దత్తత గురించి విశ్లేషణ చేయడం జరిగింది. అందులో భాగంగా మల్లి సాల గ్రామాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచనల మేరకు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు విభాగాల వారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మొదటిగా మహిళా శిశు సంక్షేమ శాఖ లో అంగన్వాడి సెంటర్లను అభివృద్ధి పరచాలని గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లను మోడల్ అంగన్వాడి సెంటర్లుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోరారు. దీనికోసం నియోజకవర్గ పరిధిలో గల పారిశ్రామికవేత్తలను, ఎన్నారై లను, విద్యావేత్తలను మొదలగువారును నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి ముందుకు వచ్చి స్వర్ణ జగ్గంపేట గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట అభివృద్ధి ప్రణాళిక అధికారి ఎన్ వివి సత్యనారాయణ, యంగ్ ప్రొబిషన్ విజయ్ కుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ బాలికల హాస్టల్ నందు స్కిల్ కాంపిటేషన్




**యర్రగొండపాలెం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం ఎర్రగొండపాలెం కేజీబీవీ బాలికల హాస్టల్ నందు ఎన్ ఈ పి-2020 భాగంగా జరుగుతున్నటువంటి ఐటీ/ ఐటీఈఎస్ ట్రేడ్ నందు 9,10, 11, 12 తరగతులు విద్యార్థులు శిక్షణ పొందడం జరిగింది అన్నారు. కేజీబీవీ వైపాలెం జూనియర్ కాలేజ్ నందు స్కూలు లెవెల్ ప్రోగ్రాం నందు డిస్టిక్ లెవెల్ కి ఎంపిక చేయడం జరిగింది అన్నారు. ఎస్ శైలజ సిహెచ్ అనురాధ సెకండ్ ఇయర్, వీ దేవి సెకండియర్, ఎస్ కాంతామనిలను ఈ కామర్స్, నెట్వర్క్ టాపర్లను సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ జె పావని భాయ్, సిహెచ్ గురమ్మ, వి సునంద మేరీ, సుజాత, ఎస్.కె మస్తాన్ బి, విద్యార్థులు హాజరు అవడం జరిగింది అన్నారు.

## చింతపల్లి డిగ్రీ కాలేజీలో సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ

పాండు కరాటే అకాడమీ చీఫ్ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ "బాకూరు పాండురాజు"





**కొయ్యూరు( చింతపల్లి) అల్లూరి జిల్లా నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా తరగతులు చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండవ బ్యాచ్ ను ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి ఆధ్వర్యంలో రెండవ బ్యాచ్ ప్రారంభించడం జరిగిందని పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు తెలిపారు. ఈ సందర్భంగా బాకూరు పాండురాజు మాట్లాడుతూ పి ఎం-ఉషా అండర్ గేల్ స్కీం ద్వారా 30 రోజులపాటు 100 మంది విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ తరగతులు ప్రారంభించడానికి పాడేరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిట్టబ్బాయి, పీఎం ఉష కోఆర్డినేటర్ డాక్టర్ వైస్ ప్రిన్సిపల్ సహకారంతో ఈ శిక్షణ తరగతులు నిర్వహించి తలపెట్టమని అన్నారు. నెలరోజుల పార్టీ సాగే ఈ శిక్షణ తరగతులలో సెల్ఫ్ డిఫెన్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్ట్రక్టర్ గణేష్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## మెయిన్ రోడ్డుకి ఇరువైపుల ఇనుప పైపులు ఏర్పాటు



**యర్రగొండపాలెం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రధాన వీధుల్లో ట్రాఫిక్ సమస్యకు అంతరాయం లేకుండా సిఐ కె అజయ్ కుమార్, ఎస్సైపి చౌడయ్య లు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పట్టణంలోని మార్కాపురం-మాచర్ల ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డు మార్జిన్ స్థలం ఆక్రమణకు గురి కాకుండా సిఐ అజయ్ కుమార్, ఎస్సై చౌడయ్య దగ్గర ఉండి ఇనుప పైపులు ఏర్పాటు చేయించారు. వ్యాపార దుకాణదారులు,చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు రోడ్డు మార్జిన్ అవతలవైపు మాత్రమే పెట్టుకొని తమ వ్యాపా రులను నిర్వహించుకోవాలని చెప్పారు. వ్యాపారస్తులు ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాహన దారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.నిత్యం ప్రజా రవాణాతో రద్దీగా ఉండే రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రతిషాపు యజమాని తమ షాపు ముందు కొనుగోలు దారులవాహనాలు నిలుపుకునేందుకు కొంత స్థలాన్ని కేటాయిం చుకోవాలని తెలిపారు. రోడ్డుక అడ్డదిట్టంగా వాహనాలు నిలిపి ప్రజా రవాణాకు ఇబ్బందులు కలిగించే వారు తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. అలా కాదని వాహనదారుల, ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్న్ అంతరాయం కలుగకుండా ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని చెప్పారు. ఎటువంటి అవాంతరాలు లేకుండా ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చిట్యాల వెంగళ్ రెడ్డికి ఘన సన్మానం




**యర్రగొండపాలెం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి ని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన యర్రగొండపాలెం మండల విద్యుత్ శాఖ సిబ్బంది.

## న్యాయవాది చాంబర్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

హాస్టల్ విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రతినిధి నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** శ్రీనివాస్ స్థానిక గోకవరం రోడ్ లోని శివ పార్వతి ఫంక్షన్ హాల్ వద్ద న్యాయవాదులు వేగి భద్రం, గవర సుధాకర్, బలబద్ధుని కామేష్ ఏర్పాటు చేసిన న్యాయవాది చాంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్టతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. అనంతరం న్యాయవాదులు ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమం ఎమ్మెల్యే నెహ్రూ పాల్గొని హాస్టల్ విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట టౌన్ లో యువ న్యాయవాదులు న్యాయవాది చాంబర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అది నా చేతుల మీదుగా ప్రారంభించడం మరింత ఆనందం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పాండ్రంకి రాంబాబు, పైడిపాల సూరిబాబు, వేములకొండ జోగారావు, సర్వసిద్ధి లక్ష్మణరావు, కంటే రామారావు, మండపాక అప్పన్న దొర, పీలా మహేష్, అరటా పోలీస్, జనసేన ఎంపీటీసీ దొడ్డ శ్రీను, కడిమిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసిన సంపరాస్ మల్టీ కాంట్రాక్టర్ సంపర సుధాకర శ్రీ వినాయక్ వర్మ

చెల్లంగిలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న సుధాకర్ శ్రీ వినాయక్ వర్మను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేటనవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంపరాస్ మల్టీ కాంట్రాక్టర్ ప్రైవేట్ సంపరాస్ ఏసియా లిమిటెడ్ అధినేత సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూసంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయానికి 40 లక్షల రూపాయలతో అన్నదాన సత్రం నిర్మించారని, చిల్లంగి గుబ్బలమ్మ గుడికి 10 లక్షల రూపాయలతో వెండి కిరీటం చేయించారని చిల్లంగి అష్టలక్ష్మి గుడికి ప్రతిష్ట నిమిత్తం పదిమంది అమ్మవార్లకు 12 లక్షల రూపాయలతో బంగారు మంగళసూత్రములు చేయించారని హైదరాబాద్ లో స్థిరపడి ప్రపంచవ్యాప్తంగా కన్స్ట్రక్షన్, బిల్డర్స్ వ్యాపారాలు నిర్వహిస్తూ పుట్టిన ఊరికి సేవ చేయాలని చల్లంగి గ్రామానికి దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ అభినందనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కాళ్ళ వెంకటేష్, నీలగిరి కాశీ , రామకృష్ణ మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు లో ఘనంగా భిర్సా దినోత్సవ ర్యాలీ.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లో భగవాన్ బీర్సా ముండా గిరిజన గౌరవ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రధాన రహదారి లో ఎంపీడీవో జీవిడి ప్రసాద్ ఆధ్వర్యంలో సచివాలయం కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది భగవాన్ భీర్సా ముండా బేనర్ పట్టి ర్యాలీ జరిపారు. భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని గిరిజన ప్రాబల్యం కలిగిన గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభ, పిసా, ఎఫ్ అర్ ఏ చట్టమరియు పిడిఐ తదితర వాటిపై ఒక రోజు పుణ్ణః చరణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని..

ప్రైవేట్ డిగ్రీ ,పీజీ,ఇంజనీరింగ్ వృత్తి కోర్సుల విద్యా సంస్థలు బంద్ కి భారతీయ విద్యార్థి మోర్చ పూర్తి మద్దతు ప్రకటిస్తుంది..

విద్యాశాఖ మంత్రినివెంటనే నియమించాలి...

వియం విఠల్ భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి.





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రిని నియమించాలి.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించవలసిన స్కాలర్షిప్ మరియు రీయింబర్స్మెంట్ సంవత్సరల తరబడి విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు కళాశాలల నుంచి ఫీజులు చెల్లించమని ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఫలితంగా చాలా మంది తమ విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీపావళి వరకు 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.విద్యార్థుల పట్ల ప్రేమ ఉంటే ఏలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని అన్నారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజు రియంబర్స్మెంట్ పైననే ఆధారపడి నడుపుతున్నారు. ఆ కళాశాలలో జీతాలు ఇవ్వలేక ఇటు విద్యార్థులకు న్యాయం చేయలేక విద్యా సంస్థలు మూసుకునే పరిస్థితి ఏర్పడింది అన్నారు. ప్రైవేట్ కళాశాలల నిర్వహిస్తున్న బంద్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నము. అదే విధంగా, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే భారత విద్యార్థి మోర్చ విద్యార్థి సంఘాల ,విద్యార్థులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్బాస్ ఖాన్ ,ఇంచార్జ్ పెరుమాండ్ల బుల్లెట్ ,కార్యదర్శి శ్యామ్, నాయకులు కార్తిక్, శివ, ప్రశాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ ఇసుక వ్యాపారులు





పట్టించుకోని అధికారులు....

యదేచ్చగా అక్రమ ఇసుక డంపులు....

**ఆలేరు నవంబర్ 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో అక్రమ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. రాజకీయ పార్టీలకు చెందిన పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులపై ఒత్తిడి చేయించి, తమ వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆలేరు పట్టణంలో అనేకచోట్ల అక్రమ ఇసుక డంపులకు రాత్రి, పగలు తేడా లేకుండా యదేచ్చగా తరలిస్తున్నారని పలువురు అంటున్నారు. ప్రస్తుతం ఆలేరు పెద్దవాగు (బిక్కేరు వాగు) ప్రవహిస్తున్నప్పటికీ కొంతమంది కూలీల ద్వారా బాగుంది ఇసుకను ఓటుకు చేర్చి, తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ నిర్మాణం కోసం 15 వందల రూపాయలకే ఇసుక సరఫరా చేస్తామని చెబుతున్నప్పటికీ, ఆలేరులో మాత్రం మూడు వేల పైచిలుకు రూపాయలను ఇందిరమ్మ లబ్ధిదారుల నుండి బస్సులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీసు, రెవెన్యూ యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ పార్టీల నాయకత్వం వ్యాపారుల పదవులను తొలగించాలని కోరుతున్నారు. అక్రమ ఇసుక వ్యాపారాన్ని అడ్డుకోకపోతే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటి, ప్రజలకు నీటి ఇబ్బందుల సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ప్రజలు చైతన్యవంతమై తిరగబడినప్పుడే అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవచ్చని పలువురు కోరుతున్నారు. వెంటనే రెవిన్యూ, పోలీసు యంత్రాంగం స్పందించి, అక్రమ ఇసుక రవాణాలను అడ్డుకోకపోతే ప్రజలే ప్రత్యక్ష కార్యక్రమకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.....

# పత్తి రైతులపై సీసీఐ విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి....

సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ డిమాండ్...

**ఆలేరు నవంబర్ 4.(అఖండభూమి న్యూస్):** అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి పత్తి పంట సాగు చేస్తున్న రైతులపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) విధించిన నూతన నిబంధనలను తక్షణమే ఎత్తివేయాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తికి కనీసం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసే విషయంలో ఇప్పటికే అనేక నూతన నిబంధనలను విధించిన సీసీఐ రైతు నెత్తిన మరో పిడుగు లాంటి నిబంధనలను విధించిందని ఆరోపించారు. ఇకనుండి ఎకరాకు 7:00 కన్నా ఎక్కువ పత్తిని సిసిఐ కేంద్రాలలో విక్రయించడానికి వీల్లేదు అనే నిబంధనలను కేంద్ర ప్రభుత్వం తాజాగా విధించిందని చెప్పారు. ప్రస్తుతం ఎకరాకు 12 క్వింటల పత్తిని సిసిఐ కేంద్రాలలో కొనుగోలు చేసే విధంగా నిబంధనలు ఉండగా, ఆ నిబంధనలను ఏడు గంటలకు పరిమితి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సీసీఐ కేంద్రాలలో క్వింటాల్ పత్తికి 8110 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. మద్దతు ధర కూడా సవాలక్ష ఆంక్షలు విధించిన సిసిఐ, నూతనంగా ఎకరాకు ఏడుపింటల పరిమితి నిబంధనలను తెచ్చి రైతులను ఇబ్బందులు పాలు చేస్తుందని ఆరోపించారు. అధిక వర్షాలతో దిగుబడి తగ్గి రైతులు నష్టపోగా, ప్రస్తుత సంవత్సరం సిసిఐ కాపాస్ యాప్ అనే యాప్ లో స్లాట్ బుక్ చేసుకుంటేనే రైతులు పత్తిని విక్రయించడానికి అనుమతి వస్తుందని ప్రకటించడం అత్యంత అమానుషమని అన్నారు. ఈ యాప్ లో సాంకేతిక సమస్య రైతులను ఇబ్బందుల పాలు చేస్తుండగా, అనేక మంది రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లు సైతం వాడే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. సిసిఐ కొత్త కొత్త నిబంధనలు తెచ్చి రైతులను తేట ముంచేందుకు కుట్రాలు చేస్తుందని మండిపడ్డారు. సీసీఐ, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో పత్తి రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నూతన విధానాలను ఎత్తివేసి, యథావిధిగా రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు సిసిఐ ముందుకు రావాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, గ్యార భాస్కర్, తదితరులు పాల్గొన్నారు....



# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు....

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు....

నవంబర్ 24 లోపు ఎన్నికల తేదీ ప్రకటించాలి....



**హైదరాబాద్ నవంబర్ 4. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో ప్రకటించాలని రాష్ట్ర హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నవంబర్ 24 లోపు ఎన్నికల తేదీ ప్రకటించాలని ఆదేశించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ఈ ప్రకారం పంచాయతీల కాలపర్తి ముగిసిన ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని గుర్తు చేసింది. తాము బీసీ రిజర్వేషన్ల పట్ల మాత్రమే అభ్యంతరం తెలిపాము తప్ప ఎన్నికల నిర్వహణకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్ గ్రామాలను పక్కనపెట్టి మిగతా గ్రామాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపిన ఎస్ఈసి. అలా విభజించి ఎన్నికలు నిర్వహించడం సరైన పద్ధతి కాదని హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. నవంబర్ 24 లోపు ఎన్నికల తేదీ ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# 31వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**బెల్లంపల్లి నవంబర్ 04(అఖండభూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ 31వ వార్డులో బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్‌స్వామి ఆదేశాల మేరకు మంగళవారం 31వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ పనుల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం తాజా మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు ఆధ్వర్యంలో అలాగే వార్డు అధికారి సాయి దీప్ సమన్వయంతో జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు తాటికొండ సుమలత,గోలి రమాదేవి లకు గృహ నిర్మాణ పనులు ప్రారంభించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లెంకల శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు,రంజిత్ కుమార్,లెంకల శ్రావణ్,గెల్లి రమాకాంత్,కాంగ్రెస్ నాయకులు బండి కుమార్ స్వామి, ఎదునూరి శ్యామ్ బాబు,బండారి రాజు, బస్తీ వాసులు లింగా రెడ్డితదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే కు, వార్డు అధికారికి అలాగే ప్రభుత్వం కు తమ కృతజ్ఞతలు తెలిపారు...

# బెల్లంపల్లి కొత్త బస్టాండులో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

బెల్లంపల్లిలో బస్సుడిపో ఏర్పాటు చేయాలని ఏంసిపిఐ(యూ)పార్టీ నాయకుల డిమాండ్




**బెల్లంపల్లి నవంబర్ 04(అఖండ భూమి న్యూస్):**బెల్లంపల్లి పట్టణ ఎంసీపీ(యూ) పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం కొత్త బస్టాండ్ ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం ఎంసిపి(యూ)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ..బెల్లంపల్లిలో కొత్త బస్టాండ్ నుంచి కాంటవరకు రోడ్డు వెడల్పు చేస్తున్న కార్యక్రమం సందర్భంగా బస్సులను కొత్త బస్టాండ్ లోనే నిలిపివేయడం జరుగుతుందని, బస్టాండుకు వచ్చే ప్రజలు,నీటి సౌకర్యం లేక,బాత్రూంలు అపరిశుభ్రంగా వుంటున్నాయిని,అదేవిధంగా బస్టాండ్ ఏరియాలో చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయని,బస్టాండ్ ఆవరణలో కరెంటు లేక వీధిలైట్లు లేక,ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని,బస్టాండ్ లోపలకి ఉన్నందువల్ల పోలీసుల ఆధ్వర్యంలో రాత్రిపూట ఒక్కసారైనా బస్ స్టాండ్ లోపల పర్యవేక్షించాలని కోరడం జరిగింది. కొత్త బస్టాండ్ లోని పలు సమస్యలు తీర్చనియెడల ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరెపల్లి రమేష్,పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# జూబ్లీహిల్స్ బిజెపి నియోజకవర్గ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం ప్రచారాన్ని ముమ్మరం చేసిన శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్...





**హైదరాబాద్ నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రదీప్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ ముమ్మరంగా ప్రచారం ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఆయన వెంబడి శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మ. మేరీ సాలో మూన్. రాఘవేంద్రరావు.షేక్ పేట డివిజన్ అధ్యక్షులు రాకేష్. మంగళవారం ఉదయం బిజేఆర్ కాలనీ. అంబెద్కర్ నగర్ కాలనీ. లక్ష్మీ నగర్ కాలనీలలో డబ్బులతో కాలనీలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో ఇంటింటా తిరిగి బిజెపి అభ్యర్థి స్టిక్కర్లను అతికించారు. అనంతరం మారబోయిన రవికుమార్ యాదవ్ కాలనీలోని ప్రజలకు బిజెపి పార్టీకి ఓటు వేయాలని కోరారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఐలు బరపరిచిన అభ్యర్థిని గెలిపించండి

న్యాయవాదులను కోరిన ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి....



**ఆలేరు నవంబర్ 4. (అఖండభూమి న్యూస్):** బార్ కౌన్సిల్ ఎన్నికలలో అఖిలభారత లాయర్ యూనియన్ (ఐలు) బలపరిచిన మందడపు శ్రీనివాసరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్రెడ్డి న్యాయవాదులను కోరారు. మంగళవారం నాడు బాలు అసోసియేషన్ సమావేశ భవనంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వనం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అభ్యర్థి మందడపు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా న్యాయవాదుల సమస్యలు, న్యాయవాదుల రక్షణ చట్టం, బీమా సౌకర్యాన్ని 15 లక్షల పెంచాలని జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించి, న్యాయవాదుల సంక్షేమం కోసం పాటుపడుతున్నానని అన్నారు. తన సేవలను గుర్తించి న్యాయవాదులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ బొల్లెపల్లి కుమార్, జిల్లా కార్యదర్శి సీసా శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు తుంగ హరికృష్ణ, పారునంది రవికుమార్, రావుల రవీందర్ రెడ్డి, సామల రమేష్, మహేష్, హనుమంతు, తోటకూరి రాజు, జి సాయి కృష్ణ, తదితర న్యాయవాదులు, పాల్గొన్నారు....

# యూసఫ్ గూడా లో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రచారం...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ సందర్భంగా ఎన్నికల ప్రచారం.లో భాగంగా యూసఫ్ గూడ లో మైనారిటీ నాయకులతో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ప్రచారంలో అనూహ్య స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గుర్తు చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సమావేశం నిర్వహించడం జరిగింది. తమ ఓటు తప్పకుండా నవీన్ యాదవ్ కే ఓటు వేసి తమ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ జి పి ఉమ్మడి జిల్లా స్థాయి కుస్తీ పోటీలో పాల్గొన్న పైడి ఎల్లారెడ్డి ...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గం మాచాపూర్ గ్రామం లో ఉమ్మడి జిల్లాస్థాయి కుస్తీ పోటీలు పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్రీడా గొప్పతనం గురించి వివరించారు, మన జిల్లా స్థాయి క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటాధని చెప్పడం జరిగింది, కుస్తీ పోటీలో పాల్గొంటున్న క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు అధికారులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# బిచ్కుంద పుల్కల్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ (ఇన్‌చార్జి) బిచ్కుంద మండలంలోని పుల్కల్ పీపీసీ (ప్రొక్యూర్మెంట్%డ% పర్చేస్ సెంటర్) ఈ సెంటర్‌ను మంగళవారం సందర్శించి, కొనసాగుతున్న వరి సేకరణ కార్యక్రమాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుల్కల్ పీపీసీ ద్వారా ఇప్పటివరకు 670 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించడం జరిగిందనీ ఆన్నారు. తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా సేకరించిన వరిధాన్యాన్ని నిర్ణీత తేమ స్థాయికి చేరుకున్న వెంటనే రైస్ మిల్లులకు తరలించాలనీ, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని, మిల్లర్ రసీదులు సకాలంలో అందేలా చూడాలని, తద్వారా రైతులకు కొనుగోలు చేసిన 48 గంటలలోపే చెల్లింపులు జరగాలనీ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి, డి సి ఎస్ ఓ, డిఆర్డిఓ , డి సి ఓ , డి ఎం సి ఎస్ , డి ఎం ఓ, తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డిని కలిసిన పల్లె....



**ఆలేరు నవంబర్ 4. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేమిరెడ్డి నరేందర్ రెడ్డిని మంగళవారం నాడు టి పి సి సి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై గల రత్నాల వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి వెంట ప్రతినిత్యం ప్రజలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, తదితరులు నిత్యం ప్రయాణిస్తుంటారని చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఆయన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.....

# మాగంటి సునీత గెలుపు ద్వారా అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి....






**ఆలేరు నవంబర్ 4.(అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని అధికార కాంగ్రెస్ పార్టీకి హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించి, అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డిలు ప్రజలను కోరారు. మంగళవారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్లో గల గాంధీ నగర్, అంబేద్కర్ నగర్, పెద్దమ్మ వాడలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈ ఉప ఎన్నికను అదునుగా వాడుకోవాలని ప్రజలకు సూచించారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి జూబ్లీహిల్స్ ఎన్నికలో ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

రేపు ఎమ్మెల్యే, ఎంపీల కార్యాలయాలను ముట్టడిద్దాం

స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని విడనాడి వెంటనే నిధులను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. రేపు, తేదీ 5-11-2025 న రాష్ట్ర ఆదేశాల మేరకు విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల కార్యాలయాలను ముట్టడించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు ?8500 కోట్లకు పైగా స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.విద్యార్థులు తమ చదువు కొనసాగించడానికి, ఫీజులు చెల్లించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం స్పందించాలి, లేనిపక్షంలో విద్యార్థి సమాజం తీవ్ర ఆందోళనకు దిగుతుందని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు..



## పాల బిల్లులు ఇవ్వాలని రైతుల ధర్నా



**సూర్యాపేట, నవంబర్ 04,(అఖండ బూమి న్యూస్):** పాల బిల్లులు ఇవ్వాలని రైతులు ధర్నా చేసిన సంఘటన మంగళవారం జిల్లా కేంద్రం శాంతి నగర్ మదర్ డెయిరీలో జరిగింది . ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్‌కు చెందిన పది మంది రైతులు గత నాలుగు నెలలుగా పాల బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపించారు. పది హేను రోజులకు ఒక సారి ఇవ్వాల్సిన బిల్లులు నాలుగు నెలలైనా ఇవ్వకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం ఆ ఊరిలో 42 మంది రైతులు గత ఇరవై సంవత్సరాలుగా పాలు పోస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పాల బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ చైర్మన్ పడిమర్తి గంగయ్య, డైరెక్టర్‌లు సూరయ్య, బజారు, మాధవ రెడ్డి, అంజయ్య, తిరుమలయ్య, చిన రాములు, ఉప్పలయ్య, శ్రీను, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు అభివృద్ధి కోసం కలెక్టర్‌ను కలిసిన జనసేన ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప



**దేవనకొండ, నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న జనసేన పార్టీ నాయకులు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ తెర్నేకల్ వెంకప్ప గారు సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి గారిని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి అంశాలపై సమగ్రంగా చర్చించారు. పందికొన రిజర్వాయిర్ నుండి ఆలూరు నియోజకవర్గానికి త్రాగునీరు, సాగునీరు అందించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రాలు మరియు గ్రామాల్లో తాగునీటి కొరతను పరిష్కరించేందుకు పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. అదేవిధంగా ఆలూరు పట్టణం మరియు పరిసర గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలపై వివరంగా చర్చించారు. వెంకప్ప గారు మాట్లాడుతూ ం “ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రజల అంచనాలకు తగ్గట్టుగా సాగాలి. పేదల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ప్రతి గ్రామాన్నీ మౌలిక వసతులతో తీర్చిదిద్దడమే మా లక్ష్యం” అన్నారు. కలెక్టర్ డాక్టర్ సిరి గారు ఆలూరు నియోజకవర్గ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖలకు తక్షణ చర్యల సూచనలు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలు ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ రంజిత్ కుమార్, ఆస్పరి మండలం జనసేన కన్వీనర్ అరవింద్ కుమార్, నాయకులు జగదీష్, అట్టేకల్లు చంద్రశేఖర్, బడేసాహెబ్, చిన్న రాముడు, చంటి తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకత్వం ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూనట్లు ఆయన తెలిపారు

## సకల కళాకారుల సంక్షేమ సంఘం

**సభ్యత్వ నమోదు నవంబర్ 20 తారీకు నుండి**



**గుంటూరు నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** స్టేజి%డ%ఫిలిం సకల కళాకారుల సంక్షేమ సంఘం ఈ సంఘంలో గతంలో ఇన్సూరెన్స్ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్క మెంబర్ కి నవంబర్ నెల ఆఖరిలోగా సభ్యత్వం ఐడి కార్డ్స్ అందజేస్తాము అని సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ చరణ్ ప్రభాకర్ చిరుగూరి తెలిపారు ఎన్నుకున్న జనరల్ బాడీ తో కలిపి కొత్త గా యాడ్ చేసిన జనరల్ బాడీ మెంబర్స్ ని ఎన్నుకోవడంలో చిన్న చిన్న మార్పు చేర్పులు కారణంగా లేట్ అయింది అని ఎన్నుకోబడిన జనరల్ బాడీని కళాకారుల కోసం కష్టపడే వారిని సపోర్ట్ చేస్తుందని తెలిపారు త్వరలో జనరల్ బాడీ మెంబర్స్ పేర్లను తెలియజేస్తాము అన్నారు 64 కలలకు సంబంధించిన ఏ కళాకారులు అయినా సరే 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వమునకు అర్హులు అని తెలిపారు త్వరలో డిసెంబర్ నెలలో కానీ 2026 జనవరిలో కానీ సకల కళాకారుల సంక్షేమ సంఘం రెండవ అవార్డు ఫంక్షన్ ఉంటుంది ఈ ఫంక్షన్ రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులను ఏకం చేసే విధంగా సుమారు 1000 మందితో ఈ అవార్డు ఫంక్షన్ జరుగుతుంది అని తెలిపారు కొత్త వారికి సభ్యత్వ నమోదు కార్యక్రమం నవంబర్ 20 తారీకు నుండి ఏరియా వైజ్ గా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు త్వరలో సంస్థ గౌరవ అధ్యక్షులు మిర్యాల ఏడుకొండలు గారు మరియు లల్లీ ఈవెంట్స్ రాము గారు ప్రెస్ నోట్ కూడా విడుదల చేస్తాము అని తెలిపారు ఈ సంస్థ కళాకారుల క్షేమమే లక్ష్యంగా భావిస్తున్న సంస్థ మన స్టేజి ఫిలిం సకల కళాకారుల సంక్షేమ సంఘం

## తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం



**చెరుకుపల్లి నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపు శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ గారి ఆదేశానుసారం అనగాని శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుమ్మలపాలెం గ్రామ పంచాయితీ లో తుఫాను వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టిడిపి నాయకులు అనగని ఆంజనేయులు ఎన్ వెంకట్రావు శివారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సాంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన

**గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు**



**చెరుకుపల్లి నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని గుల్లపల్లి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతి సాంప్రదాయాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండడం వారి యొక్క జీవన విధానంలో ఉన్నత స్థానానికి దోహదపడుతుందని గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అన్నారు. బాపట్లలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫోటోలు యమభారత్ నాటకం ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు సన్నివేశానికి దర్శకత్వం వహించిన డి,రాజాబాబు, సిహెచ్ రామకృష్ణ పాత్రలు పోషించిన విద్యార్థులు సిహెచ్ ఈశ్వర్ నాథ్ రామ్ చరణ్, షేక్ సుభాని, షేక్ ఫయాజ్, పి వి సాంబశివరావు పి కృష్ణ కుమార్,యశ్వంత్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల అధ్యాపకులు తెలిపారు.



## కే.జీ.బీ.వీ.లో విద్యార్థులకు వృత్తి విద్యా నైపుణ్య పోటీలు





**పుల్లల చెరువు నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలోని కే.జీ.బీ.వీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో. సోమవారం ఎన్ఎస్క్యూఎఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో వృత్తి విద్యా నైపుణ్య పోటీలు నిర్వహించారు. 9వ తరగతి వారు కంప్యూటర్ విభాగంలో విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించి పదవ తరగతి వారు ఏటీఎం గురించి తమ ప్రతిభను ఆవిష్కరించారు . వారి ప్రతిభను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు వృత్తి నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి, భవిష్యత్లో ఉపాధి అవకాశాలను సులభం చేస్తాయి అని అన్నారు. విజేతలకు ధృవపత్రాలు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..**

**దేవనకొండ మండల సర్వసభ్య సమావేశం అడ్డుకొని గేటు ముందు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బైఠాయింపు ముట్టడి... వైయస్ఆర్సీపీ మద్దతు...**



**దేవనకొండ నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు, డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండ మండల సర్వసభ్య సమావేశం సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం గేటు ముందు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆ పార్టీల మరియు ప్రజాసంఘాల కార్యకర్తలు బైటాయించారు. రైతు సంఘం నాయకులు సూరి సంజన్న అధ్యక్షతన జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో వీరశేఖర్, నరసరావు లు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎమ్మెల్యే బి. విరుపాక్షి, జెడ్పిటిసి రామకృష్ణ, ఎంపీపీ లక్ష్మీదేవి, ఎంపీపీ భర్త లుముంబా తదితరులు ప్రత్యక్షంగా ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతులతో కలిసి ర్యాలీ, ధర్నా అనంతరం రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై మండల అధ్యక్షులు, వ్యవసాయ అధికారి మరియు తాసిల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు.

**ఆలూరు నియోజకవర్గం అంతా కరువు... ఎమ్మెల్యే విరుపాక్షి....**

వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం మొత్తంగా కరువు బారిన పడిందని రైతును ఆదుకోవాల్సిన ప్రభుత్వం మాటలు చెబుతూ కాలం గడుపుతుందని ఆలూరు శాసనసభ్యులు బి. విరుపాక్షి పేర్కొన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించి, సంఘీభావం ప్రకటించారు. రైతులకు సంబంధించిన కార్యక్రమంలో ప్రత్యక్షంగా వైఎస్ఆర్సిపి ఎప్పుడు పాల్గొంటుందని రైతులకు అన్యాయం జరిగితే కమ్యూనిస్టులతో పాటు మేము కూడా రోడ్లెక్కుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ,సిపిఎం నాయకులు కండప్ప, బజారి, శేఖర్, అశోక్, యూసుఫ్, మహబూబ్ బాషా, నాగేష్, నరసింహులు, రాజశేఖర్, రంగస్వామి, రామంజి, తెర్నేకల్ సుధాకర్, వీరస్వామి, రాయుడు, కె.పి రాముడు, అనిల్, హనుమప్ప, రఫీ, వీరాంజి, కోమేష్, రవీంద్రా, లింగన్న, భాస్కర్,దస్తగిరి, సుబ్బయ్య, యూనుస్, మనోహర్, శంకర్, మస్తాన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తూ ధర్నా కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు..

## టిడిపి అధ్యక్షుడు పై ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



**అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత కూటమి ప్రభుత్వానికి లేదు**

**మా ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీకు లేదు**

**ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి వైసిపి మీద బురద చల్లడం కూటమి ప్రభుత్వానికి ఉన్నదే**

**పుల్లల చెరువు నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం వైసిపి అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు టిడిపి అధ్యక్షుడు గోవిందు యర్రగొండపాలెం ఎమ్మెల్యే పై అబద్ధపు ఆరోపణలు ఖండిస్తూ మంగళవారం వైసీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో దోమకాల వెంకటేశ్వర్లు ఖండించారు . ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీడీపీ మండల కన్వీనర్ ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను ఖండించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మీకుందా అంటూ ఆయన ధ్వజమెత్తారు. నియోజకవర్గం వరకు శవ రాజకీయాలు చేస్తున్నది టిడిపి పార్టీ నాయకులే అని పుల్లలచెరువు మండల అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు ఖండించారు. టిడిపి పార్టీ నాయకులకు పని పాటలు లేని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న గాని యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే ఒకవైపు ప్రజా సంక్షేమం మరొకవైపు అభివృద్ధి రెండు కల్లుగా అభివృద్ధి పయనంలో నడిపిస్తున్న ఘనత తాటిపత్రి చంద్రశేఖర్ అని ఆయన అన్నారు. లేనిపోని అబండాలు వేస్తూ టిడిపి వారు వైసీపీ పార్టీ పై బురదచల్లే రాజకీయ వ్యవహారాలను మానుకోవాలని హెంచారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు వైసిపి ప్రభుత్వంలో సుఖసంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలోనే హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రజలు దుమ్మి ఎత్తిపోతున్నారని తెలిపారు. మీ టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. వైసిపి ఎమ్మెల్యే చంద్రశేఖర్ ను విమర్శించే హక్కు మీకు లేదన్నారు.. ముంథాతుఫాన్ ప్రభావం వల్ల రైతుల కుటుంబానికి ఎంత నష్టం జరిగిందో గుర్తించావా ఇక్కడ నష్టం జరిగిందొ తెలుసుకున్నావా వారి దగ్గరికి వెళ్లి పరామర్శించావా అలాగే చిన్న కన్నీలేరు కాలువ తెల్ల గట్ల దగ్గర సప్లయర్ తెగిపోతే ఎక్కడికి వెళ్లి మీరు పరామర్శించారా ఎక్కడ మీరు పరామర్శించారు మేము చేసిన సంజయ్ పథకాలు అభివృద్ధి పథకాలు ఎవరు చేయలేదు ప్రజల్ని పిలిసి ప్రజల్లోకి వెళ్లి కూర్చొని మీరు చేసిన అభివృద్ధి ఏంటో మేము చేసిన అభివృద్ధి అంటే ప్రజల్ని కనుక్కుందాము. 18 ఏళ్లలో నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో 2019 నుంచి 2024 వరకు మేము చేసిన అభివృద్ధి ఏంటో చూపిస్తాం. ఫోటో కాల్ గురించి మాట్లాడావు ఎస్సీ ని బాగా అభివృద్ధి చేస్తానన్నావ్ ఎక్కడ అభివృద్ధి చేశారు మీరు మీ నాయకుడే అన్నాడు ఎస్సీ కులంలో పుట్టడానికి ఎవరు ఊహించరని. ఎస్సీ కులం అంటే అంత చీప్ గా ఉంది మీకు ఎస్సీలకి న్యాయం చేస్తే అమ్మవారి కింద 8800 రూపాయలు ఎందుకు ఇచ్చావు 15 వేల రూపాయలు ఇవ్వచ్చు కదా. రైతు భరోసా ఉంది ఈరోజుకి 18 ఏళ్లలో ఒక 5000 రూపాయలు వేసి దులుపుకుంటావా భరోసా రైతులకి ఇయ్యండి . ఫ్రీగా ఇసుక ఇస్తామన్నారు ఎక్కడ ఇస్తున్నారు మీరు ఫ్రీగా టన్నుకు రెండు వేల రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. నకిలీ లిక్కర్ విషయానికి వస్తే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నకిలీమద్యాన్ని సరఫరా చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని ఆయన అన్నారు. మీరు ఎంతవరకు మాట్లాడాలో అంతవరకే మాట్లాడండి అంతేకానీ మా ఎమ్మెల్యే గురించి మాట్లాడితే ఊరుకునేది లేదంటూ. ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏకలవ్య విద్యార్థిని కి విజయవంతంగా గుం డె శస్త్రచికిత్స




**జి.మాడుగుల, నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల, పదవ తరగతి విద్యార్థిని అయిన మిస్ ఎ. లోవ కుమారికి గుండె శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయినట్లు ఆమెకు చికిత్స చేసిన వైద్యులు తెలిపారు. ఆమె ధైర్యం మరియు సంకల్పం పాఠశాల, సమాజం మొత్తానికి ఎంతో స్ఫూర్తినిచ్చాయి. ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ఏకలవ్య విద్యా సొసైటీ ఆంధ్రా ప్రదేశ్ గిరిజన గురుకుల విద్య సంస్థలు (గురుకులం) కార్యదర్శి శ్రీమతి ఎం. గౌతమి, ఐ ఏ ఎస్ కారుణ్య నాయకత్వంలో ఈ విజయం సాధ్యపడిందన్నారు. ఆమె వ్యక్తిగతంగా నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ జాతీయ విద్యా తో మాట్లాడి ఆపరేషన్‌కు ఆమోదం తెలిపారన్నారు. వైద్యులతో సంప్రదిస్తూ ఎప్పటికప్పుడు విద్యార్థిని ఆరోగ్యం గురించి విచారించారు మరియు అన్ని విధాలా మద్దతు అందించి చిన్నారి ప్రాణాలను కాపాడగలిగారు. ఈ సంఘటన కోలుకోవడం, అంకితభావం మరియు సానుభూతికి నిజమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రయత్నాలకు అల్లూరి జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ శ్రీ ఎ. ఎస్. దినేష్ కుమార్, ఐ ఏ ఎస్ మరియు ఐటిడిఎ పాడేరు ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి తిరున్మణి శ్రీ పూజ ఐ ఏ ఎస్ లు బలమైన మద్దతు అందించారు అన్నారు.ప్రిన్సిపాల్ శివ్ సింగ్ చౌహాన్ మరియు పాఠశాల హెల్త్ మేడం వారిఅంకితభావంతో కూడిన పర్యవేక్షణలో, వారు వ్యక్తిగతంగా ఆసుపత్రిలో 20 రోజులు విద్యార్థినితో ఉండి, ఆమె సౌకర్యం, మానసిక బలం మరియు పూర్తి కోలుకోవడాన్ని నిర్ధారించారు. మిస్ ఎ. లోవ కుమారి మెరుగైన గుండె చికిత్స కోసం 16 అక్టోబర్ 2025న విశాఖపట్నంలోని మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. 27 అక్టోబర్ 2025న శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది.మరియు శస్త్రచికిత్స అనంతరం ఆమె 3 నవంబర్ 2025న మంచి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ విజయం గురుకులం మరియు ఏకలవ్య జి. మాడుగుల యొక్క విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం మరియు మొత్తం అభివృద్ధి పట్ల బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పాఠశాల అధికారులు, జిల్లా యంత్రాంగం మరియు వైద్య నిపుణుల మధ్య సకాలంలో సమన్వయం విద్యార్థికి సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స మరియు భావోద్వేగ మద్దతును అందేలా చేసిందనీ అభిప్రాయ పడ్డారు. విద్యార్థిని గుండె శస్త్రచికిత్స కోసం ?7,67,000 ఆర్థిక సహాయం అందించిన నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్),న్యూఢిల్లీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు . విద్యార్థికి సకాలంలో మరియు నాణ్యమైన చికిత్సను అందించడంలో ఈ సహకారం కీలక పాత్ర పోషించింది. మిస్ ఎ. లోవ కుమారి విజయవంతమైన చికిత్స మరియు కోలుకోవడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు మొత్తం గిరిజన సమాజం తమ ప్రగాఢ ఆనందాన్ని మరియు హృదయపూర్వక కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. వారి ఆనందం మరియు ఆశీర్వాదాలు పాఠశాలకు మరియు విద్యార్థులందరికీ అపారమైన ప్రోత్సాహాన్ని తెచ్చిపెట్టాయి. ఏకలవ్య జి. మాడుగుల ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్, %ఖజూ% జిల్లా అధికారులు, వైద్య నిపుణులు మరియు శ్రేయోభిలాషులకు వారి నిరంతర మద్దతు కోసం హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేసారు . పాఠశాల మిస్ ఎ. లోవ కుమారి త్వరగా మరియు పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తోంది. ఆమె ధైర్యం మరియు సానుకూల స్ఫూర్తి ఆమె సహచరులకు మరియు ఉపాధ్యాయులకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

## ప్రత్తిపాడులో కన్నుల పండుగగా కోటి దీపోత్సవం,సహస్ర లింగార్చన

**కోటి దిపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ**





**ప్రత్తిపాడు ,నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకుని కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో గురుభవాని పత్రి రమణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కోటి దీపోత్సవం,సహస్ర లింగార్చన పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.వేద పండితులు తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో అంబటి రాంబాబు,వెలుగుల నాని,పత్రి రమణ తదితర దంపతులచే మహాశివునికి మండపారాధనతో ప్రారంభించి వివిధ రకాల ప్రత్యేక పూజలు చేసి కార్తీక దామోదరుడికి అభిషేకాలు చేశారు.కోటి దీపోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరై పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి మొదటి దీపాన్ని వెలిగించారు.ఈ కార్యక్రమాన్ని తలపెట్టి విజయవంతంగా పూర్తిచేసిన నిర్వాహకులకి యువ నాయకులు అంబటి బుజ్జి, వెలుగుల నాని,గొడే హరీష్,గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ,స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు,సీబీఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,పోలిశెట్టి శ్రీనివాస్, రావూరి తాతాజీ,గానాల గంగాధర్,అప్పలరాజు పాల్గొన్నారు

## మండలంలో భూ ప్రకంపనాలు



**జి.మాడుగుల నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మండలంలో మంగళవారం స్వల్ప భూకంపానికి జి.మాడుగుల పంచాయతీ జంగల మెట్ట గ్రామంలో ఇల్లు పడిపోయింది. బాహ్యంగా ఎలాంటి నష్టము లేకపోయినప్పటికీ భూమి లోపల 10 కిలోమీటర్ల దూరములో భూమి కంపించినట్టు శాస్త్ర వేత్తలు ప్రకటించారు. మంగళవారం తెల్లవారు జామున 4.20 నిమిషాలకు ఈ భూకంపం సంభవించినట్లు పేర్కొన్నారు. రిక్టరు స్కేల్ లో దీని తీవ్రత 3.7 నమోదయ్యింది. గొప్పువీది, కుంబిడి సింగి, వంజరి గ్రామాలలో భూమి కంపించినట్టు స్థానికులు తెలిపారు

## ముద్రగడ గిరిబాబు ను కలిసిన ఎంపీటీసీ లు..



**శంఖవరం, నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండల ఎంపీటీసీ సభ్యులతో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ను కలిశారు. ఎంపీటీసీలు గ్రామాల్లో తమ పడుతున్న సమస్యలను గిరిబాబు దృష్టికి తీసుకువెళ్లారు. కొన్ని గ్రామాలకు నిధులు రాకపోవడం తో అభివృద్ధి చేయలేకపోయామని గిరిబాబు వద్ద ఎంపీటీసీ లు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిబాబు మాట్లాడుతూ ఎంపీటీసీలు పడుతున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు అందరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసి బెహరా రాజరాజేశ్వరి, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు, రామిశెట్టి నాని, లొండ బాబు, పిల్లా చిన్నా, అమరాది కాశి, అన్నిక సత్తిబాబు, పినిశెట్టి ప్రకాష్, సాధానాల అప్పారావు, జువ్వల బాబులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గిరి ప్రదక్షిణకు రూ.30 వేలతో మజ్జిగ వితరణ



**శంఖవరం, నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నిండు పౌర్ణమి బుధవారం శ్రీసత్యదేవుడు, రమాదేవిల గిరిప్రదక్షిణ యాత్ర అంగరంగవైభవంగా జరుగనుంది. ప్రతీ ఏటా నిర్వహించే గిరిప్రదక్షిణ యాత్ర ఒక ఎత్తు అయితే ఈ ప్రదక్షిణ పాదయాత్రలో పాలుపంచుకునే భక్త జనుల అన్నార్తిని, దాహార్తిని తీర్చేందుకు చేసే ఏర్పాట్లు మరొక ఎత్తు. భక్తజనం ఆకలి దప్పికలను ఇటు దేవస్థానం, అటు దాతలు కూడా సాయం అందిస్తూ ఉంటారు. మరి కొందరు ఔత్సాహిక దాతలు స్వామి అమ్మ వార్లపై భక్తితో భక్తులకు నేరుగా సేవ చేయాలనే కుతూహలంతో పండ్లు, పాలు, వివిధ ఆహార పదార్థాలు, తాగునీరు, చల్లటి చల్లనూ పంపిణీ చేస్తూంటారు. ఈ కోవలోనే కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ సేవా స్ఫూర్తితో విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు జనసేన పార్టీ అధ్యక్షుడు గొర్లి నాగేశ్వరరావు కూడా తన వంతు ఉడతా భక్తిగా రూ. 30,000 వ్యయంతో మజ్జిగ వితరణను చేయడానికి శ్రీ స్వామి, అమ్మవార్లకు సమర్పించు కున్నారు. ఇందుకు స్వచ్ఛమైన పాలు, పెరుగుతో తయారు చేసిన మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లను చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచే గిరిప్రదక్షిణ మార్గంలో మజ్జిగను అందుబాటులో ఉంచేందుకు గొర్లి నాగేశ్వరరావు, ఆయన జనసైనికులు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రోడ్డు భద్రతపై వార్డు కమిటీ ఏర్పాటు




**బెల్లంపల్లి నవంబర్ 04(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణ సిఐ కే. శ్రీనివాసరావు మంగళవారం రోడ్డు భద్రతపై వార్డ్ కమిటీ ఏర్పాటు అలాగే అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి రవికుమార్ హాజరయ్యారు.రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత,దీనిని నివారించడానికి ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని,ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ..ఇటీవల కాలంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలు ఇచ్చారు.వాహనదారుడు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటూ కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మోటార్ సైకిల్ పైన వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం చాలా ప్రమాదకరమని అది క్షమించరాని నేరం అన్నారు.రోడ్డుపై వెళ్లేటప్పుడు అతివేగంగా వెళ్లకుండా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ కూడా రోడ్డు ప్రమాదాలకు కారణం




అని సూచిస్తూ వాహనదారుడు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లు కలిగి ఉండాలన్నారు.వాహనాన్ని నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన ప్రతి డాక్యుమెంటును కలిగి ఉండాలని మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ వాటిలో ఎక్కువగా యువత అతివేగంగా నడపడం, మద్యం సేవించి నడపడం, మత్తు పదార్థాలను సేవించి రోడ్డు ప్రమాదాల కారణమవుతున్నారని వివరించారు.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ వాడకూడదని,అలా చేయడంవల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు పాఠశాల వద్ద, ఆస్పత్రిలో వద్ద మరియు జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో హారన్ ను ఉపయోగిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు.రోడ్డు మలుపుల వద్ద,జంక్షన్ల వద్ద స్పీడ్ తగ్గించుకొని వెళ్లాలన్నారు.పోలీసు వారు వెహికల్ చెకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించేది రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని దీనిని ప్రజలు అర్థం చేసుకొని పోలీసు వారికి సహకరించాలని సూచించారు.ఏసీపీ ప్రసంగిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్క డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కచ్చితంగా కలిగి ఉండాలన్నారు.వాహనదారులు ఎప్పుడు కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానివల్ల జరిగే నష్టం పూడ్చలేనిదని మరియు కుటుంబాలు రోడ్డున పడి అనాథలు కావకుండా ప్రజలందరూ అప్రమత్తం త్తంగా ఉంటూ పోలీసు వారికి సహకరిస్తూ రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కే.శ్రీనివాసరావు స్వయంగా రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞను చదివి ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,వన్ టౌన్ సిఐ కె.శ్రీనివాసరావు,పోలీసు సిబ్బంది బెల్లంపల్లి పట్టణ వార్డు కౌన్సిలర్లు ఆటో డ్రైవర్లు ఇతర వాహనదారులు,ప్రజలు యువకులు తదితరులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు...

# శేఖర్ మాదిగ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం....





**హైదరాబాద్ నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా, సూర్యాపేట మండలంలోని యార్ కారం గ్రామానికి చెందిన కొమ్ము సరోజ అంజయ్య దంపతుల కుమారుడు కొమ్ము శేఖర్ కు మంగళవారం నాడు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వై పార్థసారథి పర్యవేక్షణలో కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ మున్సిపల్ కార్పొరేటర్స్ అండ్ కౌన్సిలర్స్ టు వర్డ్స్ అర్బన్ గుడ్ గవర్నెన్స్, ఏ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై చేసిన విశ్లేషణాత్మక పరిశోధనకు గాను కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను అవార్డును ప్రధానం చేసింది. సామాజిక న్యాయసాధనలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మార్గనిర్దేశంలో నడుస్తున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎమ్మెస్ఎఫ్) కీలక నాయకుడిగా ఎదిగిన శేఖర్ ఓయూ అధ్యక్షుడిగా, పలు జిల్లాలకు ఇంచార్జిగా తన సేవలను అందిస్తూ, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శేఖర్ చిన్న వయసులోనే విద్య పట్ల ఆసక్తిని పెంచుకొని, ఐదవ తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే ప్రాథమిక విద్యను అభ్యసించారు. అనంతరం ఎల్బీనగర్ లో పదవ తరగతి వరకు, ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి తక్కువ ఓనర్లతోనే ఉన్నత విద్య వరకు అడుగులు వేశారు. నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న కాలంలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమ వ్యక్తులు పడుతుండగా విద్యార్థి నాయకుడిగా పోరాటాల్లో ముందు వరుసలో నిలబడి తన కృషితో అందరి దృష్టిని ఆకర్షించారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో పీజీ పూర్తిచేసిన ఆయన ఒకవైపు సామాజిక న్యాయ ఉద్యమంలో కొనసాగుతూనే, మరోవైపు ఉన్నత విద్యలో ప్రగతిని ఆపకుండా పీహెచ్డీ ప్రవేశం పొంది పరిశోధనలో ప్రతిభ చాటారు. డాక్టర్ ఎటు బిరుదు అందుకున్న అనంతరం తనకు స్ఫూర్తిగా నిలిచిన మందకృష్ణ మాదిగను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. పరిశోధనఅవాంతరం లేకుండా పూర్తి చేయడానికి ఎంతో చొరవ తీసుకొని సహకరించిన ప్రొఫెసర్ వైఫ్ పార్థసారథి తో పాటు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలోని అధ్యాపకులు, సిబ్బందికి శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. చిన్నతనంలో కూలి పనులు చేస్తూ, సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం జరిగిన దండోరా ఉద్యమంలో నిబద్ధతతో పనిచేస్తూనే, విద్యను ఆయుధంగా మార్చుకొని ఉన్నత లక్ష్యాలు చేరుకున్న కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపక వర్గం, విద్యార్థి సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. శేఖర్ ను ఆదర్శంగా తీసుకొని మరింతమంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు....

# అధికారుల తప్పిదంతో భూమి కోల్పోయిన ఎరుగట్ల గంగారం..

**-ఎంపీఓ, గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి**

**-10 ఫీట్ల సిసి రోడ్డు వేయాల్సింది- 14.6 ఫీట్ల రోడ్డు వేశారు..**

**-విచారణ జరిపిన డిఎల్ పిఓ శివకృష్ణ..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో ప్లాట్ లోని స్థలం నుండి సిసి రోడ్డు నిర్మించిన విషయమై ఫిర్యాదు చేసిన పట్టించుకోని గ్రామ కార్యదర్శి ఎంపిఓపై చర్యలు తీసుకోవాలని ఎరుగట్ల గంగారాం జిల్లా కలెక్టర్ తో పాటు డిపిఓకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై డీఎల్పిఓ శివకృష్ణ గ్రామానికి వచ్చి మంగళవారం విచారణ చేశారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ 10 ఫీట్ల సిసి రోడ్డు నిర్మించాల్సి ఉండగా అధికారుల తప్పిదంతో 14.6 ఫీట్లతో సిసి రోడ్డు నిర్మించారని 2025 ఫిబ్రవరి 11వ తేదీన ఎంపీఓ, గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఫిర్యాదు చేసిన ఇద్దరు అధికారులు నిర్లక్ష్యం చేశారు కాబట్టి చర్యలు తీసుకోవాలని డిపిఓకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయమై డిఎల్పిఓ మంగళవారం విచారణ చేయడానికి గ్రామానికి వచ్చారు. సిసి రోడ్డు వేసిన స్థలాన్ని పరిశీలించి సిసి రోడ్డు 14.6 ఫీట్ల రోడ్డు వేసినట్లు చెప్పారు. అయితే పంచాయతీ రాజ్ అధికారులు 10 ఫీట్ల రోడ్డు వేయాలని చెప్పగా ఉపాధి హామీలో 14.6 ఫీట్ల రోడ్డు వేశారని గంగారాం డిఎల్పిఓకు వివరించారు. అధికారుల తప్పుడు విధానాల వలన తాము ప్లాట్ లోని స్థలాన్ని కోల్పోవాల్సి వస్తుందని వాదించారు. అగ్రిమెంట్ ప్రకారం రోడ్డు వేశారని చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. ఈ విషయమై విచారణ జరిపిన డిఎల్పిఓ శివకృష్ణ మాట్లాడుతూ ఎరగట్ల గంగారాం ఫిర్యాదు మేరకు విచారణ చేయడానికి వచ్చినట్లు తెలిపారు. 2007లో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం నాన్ లేఅవుట్ ప్లాట్ లో 14.6 ఫీట్ల రోడ్డు వేశారని చెప్పారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానన్నారు.

# బెల్లంపల్లి 85,డీప్ మొదలుకొని 65, డీప్ వరకు ప్రభుత్వ భూములను



ఆక్రమిస్తున్న భూ కబ్జాదారులు




**బెల్లంపల్లి నవంబర్ 04(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 85డీప్ ఏరియా మొదలుకొని 65 డీప్ వరకు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ భూకబ్జాదారుల కబ్జా పెడుతున్నారని పలువురు అంటున్నారు.ఇది జగమెరిగిన సత్యం అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం గమన హారం,చిన్న చిన్న రూములు కట్టి మరి మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నంబర్లు కూడా తెచ్చి అమ్ముకుంటున్నారు.ఇలాంటి సంఘటనలు బెల్లంపల్లిలో కోకొల్లలుగా కొనసాగుతున్నాయి,నామమాత్రంగా సింగరేణి ఎస్ అండ్ పిసి అరకొరగా కట్టిన వాటిని తొలగించినట్లు నటిస్తున్నారు. తప్ప నివారించడానికి వారు తీసుకునే చర్యలు శూన్యం.భూకబ్జ చేసిన వారిపై ఎలాంటి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం లేదని,దీని ద్వారా భూ కబ్జాలు మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి.పరోక్షంగా సింగరేణి ఎస్.%ఒ%పిసి, రెవెన్యూ అలాగే సంబంధిత పలుకుబడి ఉన్న రాజకీయ నాయకులు కుమ్మక్కై కబ్జాల పర్వం నడిపిస్తున్నారు. అద్దె ఒక పేదవాడు మామూలు ఇల్లు కట్టుకుంటే ఆగమేఘాల మీద ఎస్ అండ్ పిసి వచ్చి తొలగిస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మొన్న 85 డీప్ నిన్న 65 డీప్ ఇలాంటి సంఘటనలు కొనసాగుతున్నాయి.65 డీప్ నందు గత కాంగ్రెస్ సహాయంలో దరిదాపు 50 పైచిలుకు ఇందిరమ్మ గృహాలు నిర్మించడం జరిగినది.చివరి బిల్లులు రాక ఆ ఇందిరమ్మ గృహాలలో ఉండుటకు అనుమతి ఇవ్వనందున ఇప్పటివరకు 50 ఇందిరమ్మ గృహాలు అలాగే ఉండిపోయినవి. వీటి ముందు కొంతమంది భూ కబ్జాదారుల కన్ను పడి ఏకంగా హద్దులు నిర్మించుకొని పోల్స్ వేసినారు. ఇలాంటి ప్రభుత్వ భూమి అక్రమునకు గురి అయితే పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు 85 డీప్ నందు అలాగే 65 డీప్ నందు పర్యవేక్షించి అక్రమించిన వారిపై చట్టపర్యం అయినా చర్యలు గైకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాము,లేని పక్షంలో సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కోసం ఆ జాగను పంచుతామని హెచ్చరిస్తున్నామన్నారు. దీనికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీ.మనీ రామ్ సింగ్ టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర నాయకులు,అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం ఎస్ జీ కే ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా నృత్యరవళి కళాక్షేత్రం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణేశస్తుతి, భో...శంబో, లింగాష్టకం, శివ శివశంకరా, జతిస్వరం, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు ప్రణతి, రమ్యశ్రీ సహస్ర, చైత్ర, భువన, దేవాన్షి, వర్ణిక, దీపిక, పూర్విక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీమతి లక్ష్మీ మహేష్ భాగవతారిణి, కర్నూలు వారిచే కార్తీకమాస విశిష్టతపై హరికథగానం చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# శ్రీశైల దేవస్థానంలోనందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైల నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# ఉపాధి హామీ పథకంతో 904 ఎకరాల్లో మొక్కల పెంపకం.

**ఎంపీడీవో, ఏపీఓ వెల్లడి.**



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం లో ఈ ఏడాది ఇంతవరకు 904 ఎకరాల్లో వివిధ జాతుల మొక్కలను ముమ్మరంగా నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల అభివృద్ధి అధికారి జివిడి ప్రసాద్, ఎన్ ఆర్ జి ఎస్, ఏపీఓ అప్పలరాజు లు తెలిపారు. కొయ్యూరు మండలం నడింపాలెం లో మంగళవారం ఇక్కడ రైతులకు పంపిణీ చేసిన 2ఎకరాల్లో 140 మొక్కలను నాటే కార్యక్రమం ను సర్పంచ్ రాజబాబు ,ఎంపీడీవో ప్రసాద్, ఏపీఓ అప్పలరాజుల ఆధ్వర్యంలో నటించారు. అనంతరం రైతులతో ఎంపీడీవో మాట్లాడుతూ గిరిజన రైతులు పండ్ల తోటల పెంపకం ద్వారా వీటిని పెంచి ఫలసాయం తో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఏపీఓ అప్పలరాజు మాట్లాడుతూ మండల పరిధిలో అన్నీ పంచాయితీల్లో మామిడి, జీడి, కొబ్బరి, జామ్రు, సిల్వర్, సీతాఫలం, సఫోట వంటి రకాల మొక్కలను దాదాపు 904 ఎకరాల్లో తొలి దశలో నాటేందుకు అందించినట్లు ఆయన తెలిపారు. రైతులు వీటిని తగిన శ్రద్ధతో పెంచి ఫలసాయం పొంది అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజబాబు మరియూ పిల్డ్ అసిస్టెంట్, విఆర్ పి లు పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా నిలబడదాం....



**ఆలేరు నవంబర్ 4. (అఖండభూమి న్యూస్):** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర చెల్లించకుండా పాలక ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి, అండగా నిలవాల్సిన అవసరం మనందరిపై ఉంది. దేశంలో రెండు కోట్ల రూపాయలు వెచ్చించి ఒక జంట కుక్కలు కొనుగోలు చేసే స్థాయిలో ఉన్న మన దేశం రైతులకు ఎందుకు అండగా నిలబడా లేకపోతున్నాం. 20 కోట్లు వెచ్చించి ఒక్కరే ప్రయాణించే కార్లు కొనుగోలు చేసే స్థాయిలో ఉన్న మన దేశం రైతాంగానికి ఎందుకు రక్షణ కల్పించలేకపోతున్నాం. 200 కోట్లు వెచ్చించి క్రికెట్ జట్లను వేలంలో కొనుగోలు చేసే స్థాయిలో ఉన్న మన దేశ పెట్టుబడిదారులు రైతాంగం కోసం ఎందుకు ముందుకు రాలేకపోతున్నారు. లక్ష కోట్ల రూపాయల పెట్టుబడిదారుల హక్కులను మాఫీ చేసే పాలకులు రైతాంగం బాధలను తీర్చేందుకు ఎందుకు ముందుకు రాలేకపోతున్నారు. 20వేల కోట్ల రూపాయలు వినోదానికి కేటాయించే మన దేశం మనకు అన్నం పెట్టే రైతుకు ఎందుకు అండగా ఉండలేకపోతున్నాం. రెండు లక్షల కోట్ల విలువైన స్పెక్ట్రం (హెయిర్ వేవ్స్) వేలం వేసే స్థాయిలో ఉన్న మన పాలకు లు రైతుల కష్టాల పరిష్కారం కోసం ఎందుకు శ్రద్ధ చూపడం లేదు. మమ్మల్ని లేదా మేము పండించే ధాన్యాన్ని మాత్రం ఎవరు వేలం వేయడానికి రారు అని రైతులు ప్రశ్నిస్తుంటే, సగటు భారతీయునిగా మనం ఎందుకు స్పందించడం లేదు. పంట పండించిన రైతు బిక్షగాడిగా మారుతుంటే, అధిక ధరలకు అమ్మే వ్యాపారులు మొత్తం లక్షాధికారులు అవుతున్నారు. చదివే హృదయం నొప్పించింది, నేను చదివాను, పంచుకున్నాను, రైతులను రక్షించకపోతే రేపటి భవిష్యత్తు ఏమిటి...

# రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన అదన కలెక్టర్



**యాదగిరిగుట్ట నవంబర్ 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని పాత గుట్ట రోడ్డు విస్తీర్ణ పనులను మంగళవారం నాడు జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. పాత గుట్ట రోడ్డు విస్తీర్ణ పనులను వేగవంతం చేసి, సోమవారం నుండి పనులను మొదలు పెట్టేందుకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ ఎం లింగస్వామి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఆలేరు నవంబర్ 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ సమీపంలోని (పెద్దవాగు) లో లెవెల్ వంతెనను మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వరద ప్రవాహంతో బ్రిడ్జి దెబ్బ తినడంతో వాహనదారులు ప్రయాణించేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేలోపు పక్కనుండి తాత్కాలిక రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని సదర్ కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఆలేరు సిఐ యాలాద్రి, ఎస్సై వినయ్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

